teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 75 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 6 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కాంగ్రెస్ త్రిమెన్ కమిటీ 3రోజుల పాటు పర్యటన

### అనుకున్న సీట్లు రాకపోవడంపై కారణాల తెలుసుకునేందుకు కమిటీ

తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అనుకున్న సీట్లను గెలవలేకపోవడంపై కారణాలను తెలుసుకునేందుకు హైకమాండ్ ముగ్గురు పార్టీ సీనియర్ నేతలతో నియమించిన కమిటీ ఈ నెల 10న రాష్ట్రానికి రానుంది. ఈ కమిటీలో సభ్యులైన పీజే కురియన్, రకిబుల్ హుస్సేన్, పరగత్ సింగ్ రాష్ట్రంలో 3 రోజుల పాటు పర్యటించనున్నారు. కాంగ్రెస్ ఓడిపోయిన లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ కమిటీ పర్యటించనుంది. పార్టీ తక్కువ సీట్లను సాధించడానికి గల కారణాలను క్యాడర్ నుంచి అభిప్రాయాలను సేకరించనుంది. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌కు తక్కువ ఎంపీ సీట్లు వచ్చిన రాష్ట్రాలకు త్రీ మెన్ కమిటీలను హైకమాండ్ నియమించింది.



# రైతు భరోసాపై సదస్సులు



### ప్రజాభిప్రాయ సేకరణకు మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం

## ఒక్కో రోజు ఒక్కో ఉమ్మడి జిల్లాలో సదస్సు

రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా జిల్లాల వారీగా సదస్సులు నిర్వహించాలని మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సభ్యులుగా ఉన్న మంత్రి వర్గ ఉప సంఘం శుక్రవారం సమావేశమైంది.



హైదరాబాద్, జూలై 5 (తీన్మార్ న్యూస్): ఒక్కో రోజు ఒక్కో ఉమ్మడి జిల్లాలో సదస్సు ఏర్పాటు చేయాలని, మూడు రోజుల్లోనే దీనికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. డిప్యూటీ సీఎం సహా నలుగురు మంత్రులు ఈ కమిటీలో ఉండగా ఒక్కొక్కరు ఒక్కో ఉమ్మడి జిల్లాలో నిర్వహించే సదస్సులో పాల్గొనేలా ప్రణాళిక రచించారు. ఈ సందర్భంగా రైతులు, రైతు సంఘాల





# ఉమాదేవి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి VS ప్రజల ప్రాణాలు..?

### ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ గడువు ముగిసి రెండు నెలలు..!

### పర్మినెంట్ "రిజిస్ట్రేషన్" ప్రొవిజినల్ గడువులోపా.. ముగిసాకా..?

వాళ్ళ ఇష్టమా..? లేక వాళ్ళు వాళ్ళ చుట్టమా..?

చట్టం ఏం చెప్తున్నది.. జిల్లా కార్యాలయంలో ఏం జరుగుతున్నది

సంబంధిత శాఖలో సమాచారం "కోరితే అన్ని" అబద్ధాలే ఇప్పిటికిప్పుడు చెప్పడం కష్టం.. కానీ వచ్చింది అప్పటికప్పుడే

తీన్మార్ "నిఘా టీమ్" ఇన్వెస్టిగేషన్లో వెలుగు చూసిన వాస్తవాలు ఓ సంఘటన జరిగితే కానీ పర్మిషన్లు, లైసెన్సులపై సోయిరాదా..?

జిల్లా కలెక్టర్ రంగంలోకి దిగడం తప్పనిసరా..?



ఎలాంటి బిర్డులు, వివరాల, టారిఫ్ పట్టికలు లేని గోడ..
(నిన్న ప్రత్యక్షమైనట్టు సమాచారం)

హన్మకొండ, జూలై 05 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లాలో పరకాల పట్టణ కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై బాధితుల పిర్యాదు, వాస్తవ, అవాస్తవాలపై వరుస కథనాలు తీన్మార్ దినపత్రికలో వెలువడడం జరిగినది. కాగా ఘటన సందర్భంలో అట్టి ఆసుపత్రి లోపల, బయట కూడా పరిశీలించినప్పుడు సందేహాలు రాగా వాటి నివృత్తికై తీన్మార్ దినపత్రిక నిఘా టీం వాస్తవ అవాస్తవాల విషయాల నిగ్గు తేల్చుటకు సంకల్పించింది. ఈ నేపథ్యంలో తీన్మార్ దినపత్రిక నిఘా టీమ్ సేకరించిన వివరాలు, విషయాలు విస్తుపోయేలా ఉండడం ఆశ్చర్యానికి గురించేస్తున్నది.

.. వివరాలు 2లో

# నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీ డొల్ల వైఖరి

### అవకాశవాదాన్ని ఎండగడుతూ ఉద్యోగాల సాధనకు డిమాండ్

### నిరుద్యోగులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టిన కేటీఆర్

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీ డొల్ల వైఖరిని, అవకాశవాదాన్ని ఎండగడుతూ ఉద్యోగాల సాధన కోసం డిమాండ్ చేస్తున్న నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు, వందల మంది విద్యార్థులపై పోలీసుల ద్వారా అణిచివేత కార్యక్రమాలని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నం చేసిన యువకులు నిరుద్యోగులను అరెస్టు చేయడాన్ని కేటీఆర్ తప్పుపట్టారు. ఉద్యోగాల భర్తీ, గ్రూప్స్ నోటిఫికేషన్లలోని

మిగతా 2 లో



# భాగ్యనగరంలో మహిళల "బోనాల" కోలాహలం

### నెల రోజుల ఆషాఢమాసం

### భాగ్యనగరం పల్లె వాతావరణం

భాగ్యనగరంలో మహిళల కోలాహలం బోనాల మొదలైంది. ఆషాఢమాసం నెల రోజులు భాగ్యనగరం పల్లె వాతావరణాన్ని తలపిస్తుంది. ఆషాఢ మాసం తొలి ఆదివారం ఈ ఏడాది జులై 7న వచ్చింది. మొట్టమొదటగా గోల్కొండలో జగదాంబిక అమ్మవారికి బంగారు బోనంతో సందడి షురూ అవుతుంది. ఎక్కడ చూసిన వేప మండలు వేపాకు తోరణాలతో ప్రతి గల్లీలో బోనాల జాతర జరుగుతుంది.

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): ఈ నెల రోజులు (జులై7నుంచి) హైదరాబాద్ లోని అమ్మవారి గుళ్ల ముస్తాబవుతాయి. అమ్మవారి పాటలు భజనలతో నగర ప్రజలు పులకించి పోతారు. గల్లీ నుంచి గోల్కొండ దాక, పాత బస్తీల నుంచి లష్కర్ దాక అమ్మోరి గుళ్లల్లో భక్తులు

మిగతా 2 లో





నల్లమల ప్రాంతాన్ని

## టూరిజం హబ్‌గా

మార్చేందుకు సన్నాహాలు

ప్రాంతాలను పరిశీలన, నివేదిక తయారికి రంగంలోకి ఇద్దరు మంత్రులు

మీడియాకు మాత్రం అనుమతి లేదు : ఫారెస్ట్ అధికారులు

అధికారుల తీరుపై సర్వత్రా చర్చలు

.. వివరాలు 2లో



# రూ.లక్ష ప్యాకేజీతో సర్కారు కొత్త స్కీమ్

తమిళనాడు తరహాలో అమలుకు నిర్ణయం


2 గోల్డెన్ అవర్‌లో ట్రీట్‌మెంట్ అందించడమే లక్ష్యం

అధ్యయనం కోసం తమిళనాడుకు ఆఫీసర్లు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు

# మరోసారి చుక్కెదురు

### సీబీఐ కేసులో కవిత కస్టడీని జులై 18 వరకు పొడగింపు



న్యూ ఢిల్లీ, జులై 05 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ కేసులో కవిత కస్టడీని జులై 18 వరకు పొడగిస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం తీర్పు వెల్లడించింది. రౌస్ అవెన్యు కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

మిగతా 2 లో



బిల్లు చెల్లింపుల్లో "అమల్లోకి" కొత్త విధానం

ఇక నుంచి విద్యుత్ బిల్లు చెల్లించాలంటే క్యూఆర్ కోడ్

తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ వెల్లడి

.. వివరాలు 2లో

# విడుదలైన "నీట్" పీజీ పరీక్ష రీషెడ్యూల్

న్యూ ఢిల్లీ, జులై 05 (తీన్మార్ న్యూస్): నీట్ పీజీ పరీక్ష రీషెడ్యూల్ విడుదలయ్యింది. నీట్ పీజీ పరీక్ష రద్దయిన దాదాపు 13 రోజుల తర్వాత నేషనల్ ఎలిజిబిబిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పీజీ ఎగ్జామ్ నిర్వహించేందుకు శుక్రవారం ప్రకటించారు. ఆగస్టు 11 న నీట్ పీజీ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. రెండు షిఫ్టులలో జరుగుతుంది. ఇటీవల నీట్

మిగతా 2 లో



# టీచర్ల ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లలో జోక్యం చేసుకోలేం

### 40 మందికి పోస్టులు ఖాళీగా ఉంచాలని హైకోర్టు ఆదేశాలు

### సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్ల డిస్మిస్

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): టీచర్ల ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. విద్యాసంవత్సరం మధ్యలో కంటే ప్రారంభంలోనే టీచర్ల ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు ఉండాలని అభిప్రాయపడింది. వేరే జిల్లాల నుంచి ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ టీచర్లను రంగారెడ్డికి బదిలీ చేయడం రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధమంటూ రంగారెడ్డికి చెందిన సుమారు 40 మందికిపైగా టీచర్లు దాఖలు చేసిన పిటిషన్లపై ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి విచారణ జరిపారు. బదిలీలు, పదోన్నతులపై గత నెల 25న మధ్యంతర ఉత్తర్వులను సవరించారు. పదోన్నతులు, బదిలీలు కొనసాగించేందుకు అనుమతి ఇస్తూనే పిటిషనర్లు 40 మంది పోస్టులను రిజర్వు చేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులపై కొందరు ఉపాధ్యాయులు దాఖలు చేసిన అప్పీళ్లను జస్టిస్ అభినంద్ కుమార్ సావిలి, జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. పిటిషనర్ల తరఫున లాయర్లు బాలకిషన్‌రావు, పీవీ కృష్ణయ్య వాదించారు. పదోన్నతులు, బదిలీలను తాము వ్యతిరేకించడంలేదని, కానీ సీనియారిటీ లిస్ట్ లేకుండా బదిలీలు చేయడం కుదరదన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా సీనియర్లు రంగారెడ్డి జిల్లాకు వస్తే ఎలాగని ప్రశ్నించారు. ప్రతివాదుల తరపు లాయర్లు రాంగోపాల్ రావు, ప్రభుత్వ లాయర్లు జోక్యం చేసుకుని ఇతర జిల్లాల నుంచి రంగారెడ్డికి వచ్చిన వారంతా జూనియర్లేనని వాదించారు. వాళ్లు రావడం వల్ల ఇక్కడి సీనియర్లకు అన్యాయం జరగదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు స్టూడెంట్స్ ప్రయోజనాలను ప్రధానంగా గమనంలోకి తీసుకుంటున్నట్టు పేర్కొంది. ఈ దశలో బదిలీలు, పదోన్నతుల్లో జోక్యం చేసుకోలేమని వెల్లడించింది. కోర్టుకు వచ్చిన 40 మందికి పోస్టులు ఖాళీగా ఉంచాలని సింగిల్ జడ్జి ఆదేశించారని, తుది తీర్పు పిటిషనర్లకు అనుకూలంగా వస్తే వాళ్లకు పోస్టుల కేటాయింపు జరుగుతుందని చెప్పింది. సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్లను డిస్మిస్ చేసింది.

# కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపించిన మంత్రి సీతక్క

### ఇందిరమ్మ రాజ్యం, ఇసుక రాళ్ల రాజ్యం అంటూ ట్విట్టర్ ట్వీట్

### బీఆర్ఎస్ అఫిషియల్ అకౌంట్ కావడంతో కేసీఆర్‌కు నోటీసులు

హైదరాబాద్, జులై 05 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి, ఎమ్మెల్యేల పార్టీ మార్పు, కమిషన్ల విచారణ వంటి అంశాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న గులాబీ బాస్ కేసీఆర్‌కు మరో బిగ్ షాక్ తగిలింది. తాజాగా మంత్రి సీతక్క కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపించారు. పరోక్షంగా మంత్రి సీతక్కను ఉద్దేశిస్తూ ఇందిరమ్మ రాజ్యం, ఇసుక రాళ్ల రాజ్యం అంటూ పార్టీ ట్విట్టర్ అఫిషియల్ హ్యాండిల్‌లో బీఆర్ఎస్ పోస్టులు పెట్టింది. ఈ పోస్టులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సీతక్క బీఆర్ఎస్ అఫిషియల్ అకౌంట్ కావడంతో దానికి బాధ్యుడిగా ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు లీగల్ నోటీసులు ఇచ్చారు. తన ప్రతిష్టకు భంగం కలిగేలా సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నిరాధార ఆరోపణలు తగవంటూ హెచ్చరించారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలకు గానూ తక్షణమే కేసీఆర్ క్షమాపణ చెప్పాలని లీగల్ నోటీసులో సీతక్క డిమాండ్ చేశారు. కాగా, పవర్ కమిషన్ నోటీసులనే పట్టించుకోని కేసీఆర్. సీతక్క లీగల్ నోటీసులపై ఏ విధంగా రియాక్ట్ అవుతారోనని ఉత్కంఠ నెలకొంది.

# నిరుద్యోగుల విషయంలో కాంగ్రెస్ పార్టీ డొల్ల వైఖరి

మొదటి పేజీ తరువాయి

సమస్యలు, జాబ్ క్యాలెండర్ వంటి అంశాల పైన టీజీపీఎస్సీ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపి, ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేయాలనుకున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు ఇదే నిరుద్యోగులతో స్వయంగా తమ పార్టీ నాయకులు రాహుల్ గాంధీతో మూలాఖాత్‌లు ఏర్పాటు చేయించి, అనేక నిరసన కార్యక్రమాలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలోకి రాగానే వారిని అణచివేసే ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేవలం ఎన్నికలకు ముందు భావోద్వేగాలు రెచ్చగొట్టేందుకు నిరుద్యోగులను వాడుకొని ఈరోజు వారు డిమాండ్ చేస్తున్న న్యాయమైన అంశాలపైన కూడా నోరు మెదపడం లేదన్నారు. ప్రజా పాలన పేరును పదేపదే వల్లే వేసే కాంగ్రెస్ సర్కార్ జమానాలో యువకులకు, విద్యార్థులకు నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వకుండా నియంతృత్వంతో వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చెప్పిన జాబ్ క్యాలెండర్ తేదీల గడువు అయిపోయిందని, వెంటనే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగులు చేస్తున్న అన్ని నిరసన కార్యక్రమాలకు భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శుక్రవారం అరెస్టు చేసిన విద్యార్థి నాయకులు నిరుద్యోగులు విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విడుదలైన "నీట్" పీజీ పరీక్ష రీషెడ్యూల్

మొదటి పేజీ తరువాయి

యూజీ పేపర్ లీక్, పోటీ పరీక్షలల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల క్రమంలో ఎన్‌బీఈఎంఎస్ జూన్ 23న జరగాల్సిన నీట్ పీజీ పరీక్షను వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా దాదాపు 52 వేల మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల కోసం ప్రతి ఏడాది దాదాపు రెండు లక్షల మంది ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు నీట్ పరీక్ష రాస్తుంటారు. పరీక్షా నిర్వహిణ విధానం పటిష్టంగా ఉండాలని, ప్రక్రియలో ఎటువంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని మంత్రిత్వ శాఖ కోరున సందర్భంగా బోర్డు నీట్ పీజీ పరీక్షను రద్దు చేసింది. నీట్ పీజీ 2024లో హాజరు కావడానికి అర్హత కోసం కటాఫ్ తేదీ ఆగస్టు 15, 2024లో ఎలాంటి మార్పు లేదు.

# నల్లమల ప్రాంతాన్ని టూరిజం హబ్గా మార్చేందుకు సన్నాహాలు

తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): నల్లమల ప్రాంతాన్ని టూరిజం హబ్ గా మార్చేందుకు అవసరమైన ప్రాంతాలను పరిశీలించి నివేదిక తయారు చేసేందుకు గాను ఇద్దరు మంత్రులు, ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలంలోని పర్యాటక ప్రదేశాల సందర్శనకు శుక్రవారం వెళ్లారు. కాగా ఫారెస్ట్ శాఖ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మీడియాకు మాత్రం అనుమతి లేదని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఇతరులకు మాత్రం అనుమతి ఉంటుందా.. మీడియాకు మాత్రం ఎందుకు ఉండదు.. అని అటవీ శాఖ అధికారుల తీరుపై సర్వత్రా చర్చలు మొదలయ్యాయి.

ఎన్టీసీఏ రూల్స్ ప్రకారం


వైల్డ్ యానిమల్స్ మేట్ టైమ్ కావడంతో నేషనల్ టైగర్ రిజర్వేషన్ ఆఫ్ అథారిటీ వారి ఆదేశానుసారం జులై 1 నుంచి సెప్టెంబర్ 31 వరకు ఫారెస్ట్ లోకి నో ఎంట్రీ విధించారు. ఈ క్రమంలో అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటన ప్రాముఖ్యత సంతరించుకున్నప్పటికి అభివృద్ధిలో భాగంగా పర్యటన కాబట్టి ఇబ్బంది లేదు. కానీ మీడియాకు అనుమతులు లేకున్నా ఫారెస్ట్ అధికారులు లాంఛనాలతో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రం మంత్రులు, అధికారులకు ధీటుగా సఫారీ వాహనం కేటాయించి అడవిలోకి పంపడం పై స్థానికంగా దుమారం రేపుతోంది. కాగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు సఫారీ వెహికిల్ లేక కొంత సేపు ఇబ్బంది పడడం గమనార్హం. ఈ యాత్ర నేపథ్యంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు వారు వ్యవహరించిన తీరుతో చట్టానికి కొందరు మాత్రమే చుట్టాలు మరికొందరు కాదు అన్నట్లుగా ఉందని చర్చనీయాంశంగా మారింది. మీడియాకు ఎంట్రీ లేకపోవడంతో అటవీ శాఖ అధికారుల పట్ల మీడియా అసంతృప్తి వ్యక్తం చేసింది.

# బిల్లు చెల్లింపుల్లో "అమల్లోకి" కొత్త విధానం


తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ బిల్లు చెల్లింపుల్లో కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకుని వచ్చింది. ఇక నుంచి విద్యుత్ బిల్లు చెల్లించాలంటే క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇళ్లలో మీటర్ల నుంచి రీడింగ్ తీశాక వచ్చే బిల్లు కిందే క్యూ ఆర్ కోడ్ ముద్రించి ఉంటుంది. వినియోగదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా దీన్ని స్కాన్ చేసి డెబిట్, క్రెడిట్ కార్డులు, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ తదితర విధానాల్లో బిల్లును చెల్లించే వెసులుబాటు ఉండనుందని అధికారులు వివరించారు. ఎస్పీడీసీఎల్ ముందు పైలట్ ప్రాజెక్టుగా కొన్ని విద్యుత్, రెవెన్యూ కార్యాలయాల పరిధిలో ముందుగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. దశల వారీగా డిస్కం పరిధిలోని అన్ని జిల్లాల్లో క్యూ ఆర్ కోడ్ బిల్లులు రానున్నాయని అధికారులు తెలిపారు.


# ఉమాదేవి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి VS ప్రజల ప్రాణాలు..?

వాస్తవానికి ఉమాదేవి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రికి మొదటగా మే 09, 2023న ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇష్యూ కాగా దాని వాలిడిటీ మే 08, 2024 వరకు ఉంది. ఇలా ఇష్యూ చేసిన ప్రొవిజినల్ సర్టిఫికెట్లో "నోట్" అని సూచిస్తూ.. ఇట్టి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందిన తేదీ నుండి మూడున్నర నెలలు గడిచిన నుండి పేర్మినెంట్ రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని ఉండగా.. అలా వారు చేసుకోకపోవడం, గడువు ముగిసే లోపు చేయకపోవడం వారి చట్టభద్ద, నిబంధనల మేరకు వైద్య సేవల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షంగా నిలుస్తున్నది. గడువు ముగిసి అట్టి ఆసుపత్రిలో ఓ ఘటన ఎదురైతే తప్ప మరియు దానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం వారు సంజాయిషీ కోరితే తప్ప ఈ ఆసుపత్రుల నిర్లక్ష్యం, రిజిస్ట్రేషన్ లేమి, రోగుల ప్రాణాలకు హామీ లేని, పూర్తి స్థాయి జవాబుదారి లేని ఘటనలు, వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. లేదంటే ఇంకా ఎంతోకాలం వెలుగులోకి రాకపోయే అవకాశం లేకపోలేదు.. ఇంతటి నిర్లక్షానికి అధికారుల అండనా..? లేక ఎవరచ్చినా.. డబ్బుతో కొడుదాం అనే డబ్బు ధైర్యమా..? అనేది అంతుచిక్కకుండా ఉంది. కాగా ఈ గడువు ముగిసినప్పటికి గడిచిన రెండు నెలల కాలం పాటు అట్టి ఉమాదేవి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో ఒపీ, ఐపీ, ఆపరేషన్లు జరుగుతూనే ఉన్నాయి. ఇట్టి ఆసుపత్రులపై, యాజమాన్యాలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోరో, వారి లైసెన్సు ఎందుకు రద్దు చేయరో అర్థం కాకుండా ఉన్నది. ఇలాంటి సందర్భాలలోనే పేదల ప్రాణాలంటే లెక్క లేదా అనే ప్రశ్నలు తలెత్తకమానదు. అంతే కాకుండా ఆసుపత్రిలోపల, బయట, లెటర్ పాడ్స్, ప్రిస్క్రిప్షన్, డిశ్చార్జ్ సమ్మరి, ఒపీ బిల్, ఇతర ఎక్కడా కూడా అట్టి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ నెంబర్ లేకపోవడం, ఎక్కడా కూడా ఆసుపత్రి టారిఫ్ వివరాలు, ఇతర వివరాలు నిబంధనలకు అనుసరించి లేకపోవడం, ప్రదర్శించకపోవడం మోసపూరిత చర్యకు నిదర్శనం కాదా అంటూ బాధితులు, స్థానికులు యాజమాన్యం పట్ల, అధికారులపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధించిన శాఖపరమైన, ఉన్నత అధికారుల తనిఖీలు లేకపోవడమే ఇలాంటి పరిస్థితులకు, ఇలాంటి సంఘటనలకు, ఇలాంటి నిర్లక్షానికి కారణాలు అవుతున్నాయి అనడంలో సందేహం వలదు. ఇలాంటి సంఘటనల విషయంలోనే అధికారుల తీరు, అధికారుల చర్యల తీరు ప్రశ్నార్థకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణాలంటే అటు అధికారులకు, ఇటు యాజమాన్యాలకు లెక్క లేదా అనే ప్రశ్న ఇలాంటి నిర్లక్ష్యం లేదా వాస్తవాలు ఎదురైనప్పుడు ప్రతీ మనిషిలో కలవర పెట్టే ప్రశ్న అవుతున్నది. మరీ దీనికి సమాధానం చెప్పే వారు ఎవరూ.. జిల్లా వైద్య ఆరోగ్య అధికారా.. జిల్లా కలెక్టరా..? మరి ప్రజల ప్రాణాల రక్షణకు బాద్యులు..?



ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ గడువు ముగిసిన సర్టిఫికెట్






రిజిస్ట్రేషన్ నెంబర్ లేని ఆసుపత్రి ధ్రువపత్రాలు

## వాళ్ళ ఇష్టమా.. వాళ్ళు వాళ్ళు చుట్టమా..? సంబంధిత శాఖలో సమాచారం "కోరితే అన్ని" అబద్దాలే

ఈ నెల 04 గురువారం రోజున తీన్మార్ దినపత్రిక నిఘా టీమ్ హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో సంప్రదించిన సందర్భంలో.. ఇట్టి ఉమాదేవి మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి యొక్క వాస్తవ అవాస్తవ వివరాల సేకరణలో భాగంగా కొంత సమాచారం కోరగా ఆశ్చర్యం.. అనుమానం రేకెత్తిన్చే విధంగా ఉండడం గమనార్హం. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అనుమతితో లభించిన ఆధారాలలో ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ గడువు ముగిసి నెలలు గడుస్తున్నాయి.. పేర్మినెంట్ రిజిస్ట్రేషన్ లేదా అని అడగగా అక్కడే ఉన్న ఓ అధికారిని తెలుపుతూ.. వాస్తవానికి వారికి ఇప్పటికి రిజిస్ట్రేషన్ విషయంలో నోటీసులు పంపలేదు.. అట్టి యాజమాన్యం పేర్మినెంట్ కు దరఖాస్తు చేసి చాలా రోజులు అవుతున్నది, కలెక్టర్ అనుమతితో చేయాల్సి ఉంటుంది, కలెక్టర్ తో మీటింగ్ అవల్లేదు అందుకే లేట్ అవుతున్నది అంటూ సమాధానం వచ్చింది. కాగా ఐతే వారు పేర్మినెంట్ రిజిస్ట్రేషన్ కు చేసుకున్న దరఖాస్తు యొక్క తేదిని తెలపాల్సిందిగా కోరగా.. ఆ అధికారిని అప్పుడెప్పుడో వచ్చిన దరఖాస్తును వెతకాలంటే చాలా కష్టం, చాలా టైం పడుతుంది, ఇప్పుడు వీలు కాదు అంటూ సమాధానం చెప్పగా.. తీన్మార్ నిఘా టీమ్ సభ్యులు మేడం మీరు బిజీగా ఉంటే ఇన్వార్డ్ లో కలుస్తాం మీరు చెప్తే వారు ఆ డేట్ చెప్తారు అని కోరగా.. నేను వస్తేనే దొరుకుతుంది అంటూ సమాధానం ఇవ్వడం జరిగింది. ఆ అధికారిని అట్టి సమాచారం ఇవ్వుటకు పూర్తిగా నిరాకరించినట్లు.. ఆసుపత్రి యాజమాన్యానికి మద్దతుగా.. సహకరిస్తున్నట్లుగా అనుమానం రాగా, వెంటనే ఇన్వార్డ్ సెక్షన్ లో సంప్రదించిన సందర్భంలో (అక్కడి ఇన్వార్డ్ సెక్షన్ ఉద్యోగి రికార్డు చెక్ చేసి ఇచ్చిన సమాధానం) విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది.. పేర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసింది.. ఆ తేదీ జూలై 04 అంటే.. తీన్మార్ నిఘా టీమ్ సంప్రదించిన రోజే.. "ఆ అధికారిని అప్పుడెప్పుడో ఇచ్చారు అన్న రోజే... అదే రోజే." ప్రొవిజినల్ ముగిసినప్పటికి ఇంకా నోటీసుకు ఎందుకు పంపలేదు..? పేర్మినెంట్ రిజిస్ట్రేషన్ దరఖాస్తు తేదీని, దరఖాస్తును ఎందుకు దాచాలని చూశారు..? అటు ప్రొవిజినల్ గడువు ముగిసినా.. ఇటు పేర్మినెంట్, మరో ప్రొవిజినల్ లేకుండా ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయడం..? సేవలు అందించడంకు పేర్మిషన్ ఇచ్చింది ఎవరూ..? డీఎం అండ్ హెచ్ఓ నా.. జిల్లా కలెక్టరా..? అంటూ ప్రశ్నలు తలెట్టుతున్నాయి.. ఇట్టి విషయాలపై సత్వర చర్యలకు జిల్లా యంత్రాంగం పూనుకొని ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన అవసరం తప్పక ఉంది. అంతే కాక ఇలాంటి అనుమతులు లేని యాజమాన్యాలపై.. వత్తాసు పలికే ఇంటిదొంగ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.




# భాగ్యనగరంలో మహిళల "బోనాల" కోలాహలం

మొదటి పేజీ తరువాయి

పోటెత్తుతారు. బోనాల పండుగొచ్చింది. బోనమెత్తుకొని మమ్మల్ని సల్లంగ చూడు తల్లీ అని భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. భాగ్యనగరంలో ప్రతి సంవత్సరం మొట్టమొదటగా గోల్కొండలో జగదాంబిక అమ్మవారికి బంగారు బోనంతో సందడి షురూ అవుతుంది. ఇక్కడి నుంచే బోనాల సంబురాలు షురూ అవుతయ్. ఒకప్పుడు తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్క ఊరిలో బోనాల పండుగను ఘనంగా జరుపుకునేవారు. అందుకే ఈ బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రతి ఏటా సర్కారు ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది తెలంగాణ సర్కార్ తరపున ఆధ్వర్యంలో బోనాల సంబరాలు జులై 7న ప్రారంభం కానున్నాయి. ముందుగా జగదాంబి అమ్మవారికి ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.



**గోల్కొండలో ఫస్ట్**

గోల్కొండ బోనాలకు వందల ఏండ్ల చరిత్ర ఉంది. కాకతీయుల కాలం నుంచి కోటలో బోనాల జాతర జరుగుతున్నదని చరిత్రకారులు చెప్తున్నన్నారు. కాకతీయుల నుంచి రాజ్యం కుతుబ్షాహి చేతుల్లోకి వచ్చినంక కూడా కోటలో ఈ జాతర కొనసాగింది. ఏటా ఆషాఢ మాసం మొదటి గురువారం లేదా మొదటి ఆదివారంలో ఇక్కడ బోవాలెత్తుతరు. గోల్కొండ కోటపై ఉన్న శ్రీ జగదాంబిక (ఎల్లమ్మ) తల్లికి ఇష్టమైన బోసం పటేల్ ఇంటి నుంచి వస్తది. పటేలోళ్లదే ఫస్ట్ బోనం. వాళ్లు బోనం పెట్టుడుతోనే జాతర షురూ అయితేది. వాళ్లు ఫస్ట్ బోనం పెట్టడం ఆనవాయితీ. అప్పట్ల నిజాం నవాబులు పటేల్ లక్ష్మమ్మతోటి బోనం చేయించి సర్కారు బోనంగా అమ్మవారికి సమర్పించే వారు. దీనికి అయ్యే ఖర్చు మొత్తం నిజాం సర్కారే భరించేది. బోనం చేసినందుకు పటేలోళ్లకు నవాబులు కానుకలు ఇచ్చేవారు. అదే ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే ఇప్పుడు సర్కార్ తరపున పటేలోళ్లఫ్యామిలీ నాలుగోతరం బోనం చేస్తున్నది. జాతరకు రెండు రోజుల ముందే పటేలేళ్ల ఇంట్ల పూజలు మొదలవుతాయి. అప్పట్లో బంజరా దర్వాజ దగ్గర్నుంచి డప్పు, డోలుతో సబ్బండ కులాల వృత్తుల వాళ్లతో కలిసి పటేల్ వంశస్తుల ఇంటి నుంచి ఐదు గంటలకు బోనం కోటకు చేరేది. ఇప్పుడు రోడ్డు విస్తరణలో వాళ్ల ఇల్లు పోవడంతో బంజర దర్వాజ దగ్గరున్న నాగమ్మ గుడిలో బోనం వండి కోటకు తీసుకు వెళ్తున్నారు. దీన్నే 'పటేలమ్మ బోనం సర్కార్ బోసం' అంటారు. ఆదివారం నాడు (జులై 7) లంగర్ హౌజ్ నుంచి మొదలయ్యే తొట్టెల ఊరేగింపు, పూజారి ఇంటి నుంచి వచ్చే అమ్మవారి ఉత్సవవిగ్రహాలు (ఘటం), పటేలమ్మ ఇంటి నుంచి వచ్చే సర్కార్ బోనం ఈ మూడూ దప్పుల దరువులు, పోతురాజుల విన్యాసాలతో ఒకేసారి గోల్కొండ కోటకు చేరుకుంటాయి. ఈ రోజే (జులై7) మొదటి బోనం ఇస్తారు. ఇప్పటి నుంచి ఆషాడ మాసంలో ప్రతి గురువారం, ఆదివారం గోల్కొండ కోటలో బోనాలు సమర్పిస్తారు. గోల్కొండ తొలి బోనం తర్వాత, పదిహేను రోజులకు సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోవాలు సమర్పిస్తారు. ఇది రెండు రోజుల జాతర. వారం రోజుల తర్వాత హైదరాబాద్లో బోనాల పండుగ జరుపుకుంటారు. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయం, హరిబౌలి అక్కన్న మాదన్న ఆలయం, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయాలతో పాటు పాతబస్తీలోని అన్ని ఆలయాల్లో బోనాల జాతర జరుపుకుంటారు.

# రూ.లక్ష ప్యాకేజీతో సర్కారు కొత్త స్కీమ్

తెలంగాణ బ్యూరో, జులై 05 (తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో చికిత్స అందించేందుకు తమిళనాడు తరహాలో ట్రామాకేర్ వ్యవస్థను అమల్లోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర సర్కారు పనులు స్పీడప్ చేసింది. తమిళనాడులో అమలవుతున్న వ్యవస్థను అధ్యయనం చేసేందుకు ఆరోగ్య శాఖ ఆఫీసర్ల బృందాన్ని ఆ రాష్ట్రానికి పంపింది. వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, మెడికల్ కార్పొరేషన్ ఎండీ సహదేవ్ తదితరుల బృందం గురువారం తమిళనాడు వెళ్లింది. అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ దవాఖాన్లతో పాటు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లోనూ బాధితులకు చికిత్స అందేలా తమిళనాడు ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొచ్చింది. యాక్సిడెంట్లు, గుండెపోట్లు, సూసైడ్స్ తదితర ఎమర్జెన్సీ కండిషన్‌లో ఉన్నవారికి ప్రైవేటు హాస్పిటల్స్‌లో ఉచితంగా చికిత్స అందేలా ట్రామాకేర్ ప్యాకేజీని అక్కడి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ ప్యాకేజీలో భాగంగా ట్రామాకేర్‌లో అడ్మిట్ అయ్యే పేషెంట్‌కు రూ.లక్ష వరకూ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుంది. గోల్డెన్‌అవర్‌లో ట్రీట్‌మెంట్ అందించి బాధితుల ప్రాణాలను కాపాడడమే ఈ స్కీమ్ ఉద్దేశం. మన రాష్ట్రంలో కూడా ఇలాంటి విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# రైతు భరోసాపై జిల్లాల వారీగా సదస్సులు

మొదటి పేజీ తరువాయి

ప్రతినిధులు, ఇతరుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతు సదస్సులు నిర్వహిస్తూ అభిప్రాయాలు సేకరించారు. సహకారశాఖ ఆధ్వర్యంలో జూన్ 29న ఈ సదస్సులు ప్రారంభంకాగా ఈ నెల 4వ తేదీకి షెడ్యూల్ పూర్తయింది. మిగిలిన పీఏసీఎసల్లో రెండు రోజుల్లోగా పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత జిల్లా స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు ప్రతి మంగళవారం రైతు వేదికల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూడా అభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. వీటిలోనూ మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు పాల్గొనాలని నిర్ణయించారు. వీడియో కాన్ఫరెన్సుల్లో మంత్రులతో నేరుగా మాట్లాడలేని రైతులు లిఖిత పూర్వకంగా తమ అభిప్రాయాలను అధికారులకు ఇచ్చే అవకాశం కల్పించారు. అలాగే, తాజా మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌ల అభిప్రాయాలు సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. చివరిగా ఈ అభిప్రాయాలన్నింటినీ క్రోడీకరించి, అసెంబ్లీలో ప్రతిపక్షం ముందు పెట్టనున్నారు. అధికార, ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలు తీసుకొని, కేబినెట్‌లో చర్చించిన తర్వాత రైతుభరోసా విధివిధానాలు ఖరారు చేయనున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోసారి చుక్కెదురు

కవితను తిహార్ జైలు అధికారులు న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసులో విచారణ జరిపిన అనంతరం కవిత కస్టడీనీ జులై 18 వరకు పొడగిస్తున్నట్లు రౌస్ అవెన్యు కోర్టు న్యాయమూర్తి తెలిపారు. ప్రస్తుతం కవిత తిహార్ జైల్లో ఉన్నారు. అదే విధంగా ఈడీ కేసులోనూ కవిత జ్యుడిషియల్ కస్టడీని కోర్టు మరోసారి పొడిగించింది. ఆమెతో పాటు ఈ కేసులో ఉన్న ఆప్ నేత మనిష్ సిసోడియా కస్టడీని జులై 25వ తేదీకి పొడిగిస్తూ బుధవారం రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలిచ్చింది. కాగా, ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కవితను మార్చి 15న హైదరాబాద్‌లో ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఆ తర్వాత ఇదే కేసులో సీబీఐ అధికారులు కూడా విచారించారు. ఏప్రిల్ 11వ తేదీన ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ రెండు కేసుల్లో ఆమెకు బెయిల్ తిరస్కరస్తూ న్యాయమూర్తి జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ వస్తున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సత్సంగ్ పై అన్నీ అనుమానాలే

యూపీ లో జరిగిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం అనేక కుటుంబాలలో పెను విషాదం నింపింది. హత్రస్ జిల్లాలో జరిగిన సత్సంత్ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగింది. రతిభాన్ పుర్ లో శివారాధన కార్యకమం సమయంలో ఒక్కసారిగా జరిగిన తొక్కిసలాటలో దాదాపు 126 మంది మృతి చెందారు. ఇది మట్టి రాసిన మరణశాసనం. మట్టి కోసం ఎగబడి.. ఆ మట్టిలోనే కలిసిపోయారు. ఇది నమ్మకమా.. మూఢనమ్మకం అనే రేంజ్ దాటి.. పిచ్చి.. పైత్యం వరకు వచ్చింది. లేకపోతే.. ఓ బాబా పాదధూళి కోసం ఎగబడటం ఏంటి? అక్కడ తొక్కిసలాట జరిగి 120 మందికిపైగా మృతి చెందడం ఏంటి? ఇంతకీ యూపీలో అసలేం జరిగింది? జనాలు ఇంతలా వెర్రెక్కిపోవడానికి కారణమేంటి?తరతరాలుగా వస్తన్న ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు అంటే ఓకే. కానీ వీటికి అమాయకత్వం.. నిరక్షరాస్యత.. అతి నమ్మకం తోడైతే.. హాథ్రస్ లాంటి పరిస్థితులే ఎదురవుతాయి. లేకపోతే ఆయన పాదధూళి.. ఆయన కారు వెళ్లిన దారిలో మట్టి కోసం జనాలు ఎగబడటం ఏంటి ? అప్పుడు జరిగిన తొక్కిసలాటలో 120 మందికిపైగా మృతి చెందడం ఏంటి ? నిజానికి ఇది ప్రమాదవశాత్తు జరిగిన దారుణం కాదు.. హత్యలు. ఇన్ని ప్రాణాలు తీసిన హంతకులు.. ఈవెంట్‌ను సరిగా నిర్వహించని ఆర్గనైజర్స్.. ఫేమ్ తప్పు.. ప్రజల ప్రాణాల గురించి ఆలోచించని భోలే బాబా.. ఇన్ని లక్షల మంది తరలివచ్చినా కనీసం అటువైపు చూడని ప్రభుత్వ వ్యవస్థలు. వీరందరిదీ తప్పే. వీరి నిర్లక్ష్యమే ఇప్పుడింత మంది ప్రాణాలు పోయేందుకు కారణమైంది.బోలేబాబా భక్తుల్లో సమాజ్‌వాద్ పార్టీ నేత అన్వర్ సింగ్ జాతవ్ కూడా ఒకరు.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భోలే బాబా ఆధ్వర్యంలో జరిగింది. మొదటినుంచి అసలు ఆయన బాబాయేనా? కాషాయ వస్త్రాలు ధరించకుండా కేవలం తెల్లటి వస్త్రాలు మాత్రమే ధరించే ఈ బాబా అసలు పేరు నారాయణ్ శకర్ హరి. యూపీలోని ఎటా జిల్లాలోని బహదూర్ నగరి గ్రామం. హరి భార్య మానవ్ మంగళ్ మిలాన్ సద్భావన సమగం పేరిట ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గతంలో తాను ఉత్తరప్రదేశ్ ఇంటెలిజెన్స్ బ్యూరోలో పని చేసినట్లు చెప్పుకున్నారు. భోలే బాబాగా ప్రసిద్ధి గాంచిన ఈ హరి.. కాషాయం దుస్తులు ధరించడు. కేవలం తెలుపు రంగులో ఉండే దుస్తులు మాత్రమే ధరిస్తాడు. సంపాదించిన డబ్బునంతా తన భక్తుల కోసమే ఖర్చు పెడుతున్నట్లు చెప్పాడు. ఇక ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో పని చేసినప్పుడు కూడా తాను ఆధ్యాత్మికంలో మునిగి తేలేవాడినని తన భక్తులకు వివరిస్తుంటాడు. తనలో నింపుకున్న ఆధ్యాత్మికతను అందరికీ పంచాలనే ఉద్దేశంతో 1990లో ఇంటిలిజెన్స్ బ్యూరో ఉద్యోగానికి రాజీనామా చేశారు. అప్పటినుంచి పూర్తిగా ఆధ్యాత్మిక జీవితానికి అలవాటు పడ్డారు.గతంలోనూ ఈ భోలే బాబా పలు ఈవెంట్లు నిర్వహించి కటకటాలపాలయ్యాడు. 2022 మే నెలలో కోవిడ్ పీక్ స్టేజీలో ఉన్నప్పుడు కూడా ఇదే మాదిరిగా ఓ ఆరాధన కార్యక్రమం నిర్వహించాడు. కరోనా నిబంధనలు కూడా ఉల్లంఘించాడనే కారణంగా భోలేబాబాపై కేసులు నమోదు అయ్యాయి. పోలీసులు కేవలం 50 మందికే అనుమతి ఇస్తే ఆయన 50 వేల మందికి అనుమతించాడు. ఇక ఈ భోలే బాబు తన సొంత కార్యక్రమాలకు సంబంధించిన ఈవెంట్లు , తన ప్రసంగాలను ప్రచారం చేసుకోవడానికి సొంతంగా ఓ యూట్యూబ్ ఛానల్ కూడా ఉంది. ఈ ఛానల్ కు దాదాపు 30 వేల మందికి పైగా ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది. .బోలే బాబాకు సంబంధించి మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. అతను ఇప్పటి వరకు భక్తుల నుంచి ఎలాంటి విరాళాలు, దక్షిణలు, కానుకలను తీసుకోలేదు. కానీ, ఉత్తరాదిలో అనేక ఆశ్రమాలను ఎలా స్థాపించాడు అనే విషయం ఎవరికీ బోధపడకుంది. ఉత్తరప్రదేశ్‌లోనే వేరువేరు ప్రాంతాల్లో సొంత స్థలాల్లో ఆశ్రమాలను ఏర్పాటు చేశాడు. ఎల్లప్పుడూ తెల్లటి వస్త్రాలలోనే భక్తులకు కనిపించేవాడు. పైజామా కుర్తా, ప్యాంట్ –షర్ట్, సూట్‌లలో ఎక్కువగా కనిపిస్తాడు. ఇంతటి ఫాలోయింగ్ ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో గానీ, ఇంటర్నెట్‌లో గానీ ఇతని గురించి ఎక్కడా ప్రస్తావన లేకపోవడం మరో విచిత్రం. క్షేత్రస్థాయిలో మాత్రం ఆయనకు లక్షలాది భక్తులున్నారు. అతను నిర్వహించే కార్యక్రమాల్లో వందలమంది వలంటీర్లు ఉంటారు. వీరు భక్తులకు ఉచితంగా నీళ్లు, ఆహారం పంచడం నుంచి రద్దీని నియంత్రించేంత వరకు అన్నీ వారే చూసుకుంటూ ఉంటారు. ఈయనకు ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, ఢిల్లీలో భక్తులు ఉన్నారు. భోలే బాబా ఆశీర్వాదం కోసం ఈ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తుం టారు. జులై 2వ తేదీన చోటు చేసుకున్న తాజా ఘటనతో భోలే బాబాపై మరోసారి ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారు.2006లో వీఆర్ఎస్ తీసుకుని భోలేబాబాగా అవతారం ఎత్తిన ఈయన . తనకు ఎవరూ గురువులు లేరని, భగవంతుడే తనకు జ్ఞానాన్ని అనుగ్రహించాడని చెప్పుకుంటాడు భోలే బాబా. మొదట్లో తన సొంత గ్రామంలోనే ఒక గుడిసెలో ఉంటూ ఆధ్యాత్మిక ఉపదేశాలు చేసిన భోలేబాబా.. ఇతర ప్రాంతాల్లో కూడా తన ఆశ్రమాలను ఏర్పాటు చేశాడు. ఇతడికి ఉత్తరప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులు ఉన్నారు. తన భక్తులకు బోధనలు ఇచ్చేందుకు ప్రతి ఏటా సత్సంగ్ పేరుతో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తాడు భోలే బాబా. ఈ సత్సంగ్‌లో తన భార్యతో పాటు ఆసనంలో కూర్చుని బోధనలు అందిస్తాడు భోలే బాబా. కార్యక్రమం చివర్లో బాబా అనుచరులు భక్తులకు జలాన్ని పంపిణీ చేస్తారు. ఈ పవిత్ర జలం తీసుకుంటే రోగాలు దూరమవుతాయని భక్తుల విశ్వాసం. అందుకే ఈ సంత్సంగ్‌కు లక్షల సంఖ్యలో జనం తరలి వస్తుంటారు.కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటించ కుండా.. 50వేల మందితో ఈ కార్యక్రమం నిర్వహించాడు భోలే బాబా.ప్రస్తుతం ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో గత రెండేళ్లుగా భారీగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.. బాబా అనుచరులు. ఈ ఏడాది రతిభాన్పూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రచారం కూడా నిర్వహించారు.ఊరూరా పోస్టర్లు అంటించారు. అయితే ఇంతపెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నా కూడా.. పోలీసుల నుండి గానీ, అధికార యంత్రాంగం నుండి గానీఎలాంటి అనుమతులు తీసుకోలేదు

# లేబర్ కోడ్లను అమలు చేస్తామన్న హామీ ఏమైంది?

**– కార్మిక హక్కులను పట్టించుకొని ప్రభుత్వాలపై పోరాటం ఉధృతం చేద్దాం**

**– తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ సెక్రటరి రేవతి కళ్యాణి**




జవహర్ నగర్, జులై 05(తీన్మార్ న్యూస్): లేబర్ కోడ్లను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మొద్దు నిద్రను విడనాడాలని, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ఉవ్విళ్ళురుతున్న ప్రధానీ మోదీ కార్మికుల హక్కులను పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ సెక్రటరి రేవతి కళ్యాణి దుయ్యబట్టారు. జులై 10న కార్మికుల కొరికల దినం పాటించాలని కోరుతూ జవహర్నగర్ కార్పొరేషన్ ప్రభుత్వ ప్రాథమిక దవాఖానాలో ఆశావర్కర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం గొడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవతి కళ్యాణి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా గత 15ఏళ్ళ నుంచి పనిచేస్తున్న ఆశావర్కర్స్ కి పరీక్షలు నిర్వహిస్తామనడం విడ్డురంగా ఉందని, కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తు కార్మికుల న్యాయమైన హక్కులను తొక్కాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి షెక తగిలే విధంగా జులై 10న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం 6గ్యారంటీ హామీలను అమలు చేస్తామని చెప్పి 6 నెలలు గడుస్తున్న కార్మికులను కాపాడే హామీలు ఏమీ చేయలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాయే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మేడ్చల్ జిల్లా సీఐటీయూ కోశాధికారి ఉన్ని కృష్ణన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాధా, రాణి, శిల్ప, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**– మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి**

**– బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం**



పెబ్బేరు, జూలై 05(తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని వనపర్తి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి అన్నారు. పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు మరియు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు శుక్రవారం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అనంతరెడ్డి, నాగరాజు, రజని, బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, బాలమ్మ, శ్రీధర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన విద్యా కార్యక్రమాలను, విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్యనేర్పిన తీరుతెన్నులను గుర్తుచేసి ఉపాధ్యాయ వర్గంలో వారు ఆణిముత్యాలని ప్రశంసల జల్లు కురిపించారు. ఏ పాఠశాలలో పని చేసినా మన్ననలు పొందాలన్నారు. ఉద్యోగ జీవితాల్లో బదిలీలు సాధారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల వికాసానికి చేసిన సేవలు అద్భుతమన్నారు. బదిలీపై వెళ్తున్న పాఠశాలల్లో కూడా ఇలాగే కష్టపడి పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికోసం కృషి చేయాలన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, అలాంటి మన దేశ భవిష్యత్తును మార్చే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నందున గర్వపడాలని, వారి సేవలను కొనియాడారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారులు వారానికి రెండు సార్లు పారిశుధ్యంపై పర్యటించాలి

**– జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



పెబ్బేరు, జూలై 05(తీన్మార్ న్యూస్): నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పెబ్బేరు మున్సిపాలిటీ, మండల పరిధిలోని గుమ్మడం, యాపర్ల గ్రామాల్లో ఉదయాన్నే పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను, ఆశా కార్యకర్తలను ఆదేశించారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డ్ లో శానిటేషన్ పనుల్ని పరిశీలించారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు. పరిసరాల్లో నీటి నిల్వ,పాత టైర్లు తీసివేయాలని సూచించారు. ప్రత్యేక అధికారులు వారానికి రెండు సార్లు పర్యటించి పారిశుధ్యం బాగుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఇళ్ల పరిసరాలు పరిశీలించి పాత డబ్బాలు, కుండల్లో నిలువ ఉన్న నీటిని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రై డే పై అవగాహన కల్పిస్తున్నారా ? లేదా అని ప్రజలతో ఆరా తీశారు. అనంతరం గుమ్మడం, యాపర్ల గ్రామాలలో డ్రై డే గురించి ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా,మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే, దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించాలన్నారు.

**అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన**

పెబ్బేరు మండలం, గుమ్మడం, యాపర్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్లు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఇళ్ల దగ్గర పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో యాదయ్య,జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్, ఆర్డీవో పద్మావతి, అడిషనల్ డీఆర్డీఓ నాగేంద్ర, డీఎల్పీఓ రఘునాథ్, వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, ఏఈ రమేష్ నాయుడు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ అరెస్ట్

**– అక్రమ అరెస్టును ఖండిస్తూ బిఆర్ఎస్ కార్యకర్తల నిరసన**





రాజాపేట, జూలై 05(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నిరుద్యోగుల జేఏసీ అఖిలపక్షాల ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునివ్వడంతో రాజాపేట మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ ని శుక్రవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి రాజాపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టుకు మద్దతుగా బిఆర్ఎస్ మండల పార్టీ సంఘీభావం తెలియజేసి అక్రమంగా అరెస్టు చేసిన మండల టిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ అరెస్టును ఖండిస్తూ పల్లె సంతోష్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై పలు ఆరోపణలు చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అయినటువంటి నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టుల సంఖ్య పెంచాలని గ్రూప్ 1 మెయిన్స్ లో 1: 100 నిష్పత్తిని పాటించాలని, జీవో నెంబర్ 46 ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇదే విదంగా ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో విద్యార్థిలోకం తప్పకుండా బుద్ది చెబుతుందని ఉద్యమాలు తెరాస పార్టీకి కొత్తేమికాదని తప్పకుండా నిరుద్యోగుల తరపున పోరాటం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజాపేట బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష్, జనరల్ సెక్రెటరీ సందిల భాస్కర్ గౌడ్, జాల మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, సీనియర్ నాయకులు బిల్ల శ్రీనివాస్ నియోజకవర్గ యువ నాయకులు మోత్కుపల్లి నవీన్, రెడ్డబోయిన రాజు, మంత్రాల సుమన్, కోయ బాలరాజు, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమాడ్ల బాలకృష్ణ, మార్క శివగౌడ్, తండా వెంకటేష్ గౌడ్, నీల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట (టీజేయు) అధ్యక్షులుగా భూపతి శ్రీనివాస్







**– నియామక పత్రం అందజేసిన జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. యూసుఫ్**

రాజాపేట, జూలై 5 (తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్(టీజేయు) జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు యండి. యూసుఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజాపేట మండల టీజేయు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూపతి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పెంటా సత్యనారాయణ,రాజేష్, ప్రధాన కార్యదర్శిగా తిప్పారం కనకయ్య, కార్యదర్శిగా టి.నరేష్, కార్యవర్గ సభ్యులుగా మీసా వెంకటేశం, బూడిద నరేష్, ఇప్పల రమేష్, పి.రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు నూతన కమిటీని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజేయు సభ్యులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి, జూలై 05(తీన్మార్ న్యూస్): జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ శశాంక శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జెడ్పి పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో కలెక్టర్ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ శుక్రవారం జిల్లా పరిషతక్కు చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పి సిఈఓ కృష్ణ రెడ్డి, ఇతర అధికారులు కలెక్టర్ శశాంకకు స్వాగతం పలికి పుష్ప గుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

# సకాలంలో బస్సులు నడిపించాలంటూ విద్యార్థుల రాస్తారోకో



రాజపేట, జులై 05(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం పుట్టగూడెం గిరిజన తండా, కొండేరు చెరువు గ్రామం చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శుక్రవారం సాయంత్రం రాజపేట మహాత్మా గాంధీ కూడలి వద్ద రాస్తారోకో చేశారు. బస్సులను ఇతర వాహనాలను ఆపి ఆందోళన చేపట్టారు. సకాలంలో తమకు ఉదయం సాయంత్రం బస్సులను నడిపించాలంటూ నినాదాలు చేశారు. బస్సు డ్రైవర్ నచ్చ చెప్పినప్పటికీ ఆందోళన విరమించలేదు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్ విద్యార్థులకు నచ్చజెప్పి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించన్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఇంజ నరేష్ తెలిపారు. దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి సారించండి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**వరద నీటిపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**గర్భిణీ స్త్రీలను, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించాలి**

**సాధారణ ప్రసవాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలి**

**విధులలో సమయపాలన పాటించాలి**





మంగపేట, జూలై 05 (తీన్మార్ న్యూస్): వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఒక్కరు వ్యాధుల బారిన పడకుండా చూడాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే తక్షణమే ఆయా గ్రామాలకు వెళ్లి చికిత్స అందించాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ఆఫ్ లైన్, ఆన్లైన్, వాట్సప్ ప్రతి దరఖాస్తులకు ఇన్వార్డ్ చేయాలన్నారు. కార్యాలయాలకు వచ్చిన ప్రతి దరఖాస్తు స్వీకరించిన తేదీ, పరిష్కారమైన తేదీలు నమోదు చేయాలన్నారు. రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులకు పరిష్కారం చేసి సమయానికి ధృవపత్రాలను ప్రజలకు అందించాలని సూచించారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ హాని లేకుండా అధికారులు సమయ సందర్భాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. పారిశుద్యం విషయంలో గ్రామమంతా తిరగాలని, ఎక్కడైనా రోడ్ల పై నీరు నిలువ ఉండడం, డ్రైనేజీ మూసుకుపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వంటివి జరిగినట్లయితే వాటిని తొలగించాలని, దోమలు కుట్టకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భవనాలు వినియోగంలో లేకుంటే, ప్రభుత్వం భూములలో నిర్మాణ పనులు చేపట్టకపోతే అట్టి ప్రభుత్వ భూములను, భవనాలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఎం పి డి ఓ కార్యాలయం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో టీజీ ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మించుటకు స్థలం పరిశీలించారు. వెంటనే బస్టాండ్ నిర్మాణంనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని టి జి ఆర్ టి సి అధికారులను, అడ్డంగా ఉన్న 3 విద్యుత్తు స్తంభాలను మార్చలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తుల రవి, టి.జి.ఆర్.టి.సి. ఈ ఈ భాస్కర్, డి ఎం సురేష్, తహసిల్దార్ వీరాస్వామి, ఎంపి డి ఓ, కృష్ణ ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు, ఎం హెచ్ ఓ, ఎం పి ఓ, ఎం ఈ ఓ, ఏ ఓ, సుపర్వేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**– జిల్లా కలెక్టరు హనుమంత్ కే .జెండగే**

**శుక్రవారం నాడు కలెక్టరు**





భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 05(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలం, జనంపల్లి రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రిన్సిపాల్ ఎస్.రాజాను సిబ్బంది గురించి అడిగి అటెండెన్స్ రిజిష్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థినులను కలిసి చదువు, సబ్జెక్టుల బోధన గురించి, హాస్టల్లో వారికి అందుతున్న భోజన, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. నులి పురుగుల నివారణ అల్బెండజోల్ మాత్రలు వేసుకున్నారా అని అడిగారు. అందరం వేసుకున్నామని విద్యార్థినులు కలెక్టరుకు తెలిపారు. హాస్టల్లో వంట గది, స్టోర్ రూమ్, డార్మినాటరీ, వాష్ రూములను పరిశీలించి రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఎలాంటి అలసత్వానికి తావివ్వకుండా హాస్టల్ నిర్వహణ జాగ్రత్తగా నిర్వహించాలని, భోజనం సంబంధించి మెనూ ప్రకారం నాణ్యమైన ఏర్పాట్లు ఉండాలని, పరిశుభ్రత, పారిశుద్యం ముఖ్యమని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినులకు ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాస్టల్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి బి.అంజిరెడ్డి, పంచాయితీ సెక్రటరీలు రమాదేవి, ఖదీర్, ఉన్నారు.



# జూలై 07 న జరిగే ఎమ్మార్పిస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**– యాచారం మండలం ఎమ్మార్పీఎస్ ఇంఛార్జ్ మూలి మహేష్**



యాచారం, జూలై 05(తీన్మార్ న్యూస్): జూలై 07 న జరిగే ఎమ్మార్పిస్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి అని యాచారం మండలం ఎమ్మార్పీఎస్ ఇంఛార్జ్ మూలి మహేష్ అన్నారు. యాచారం మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలని, అన్ని అనుబంధ సంఘాల జిల్లా, మండల గ్రామ స్థాయి నాయకులు జాతి ఆత్మగౌరవ జెండా అయినటువంటి ఎమ్మార్పీఎస్ జెండాల ఆవిష్కరణలను కచ్చితంగా విజయవంతం చేయవలసిందిగా కోరారు. మందకృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు నంది వనపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ యాచారం మండలం ఇంచార్జి మూలి మహేష్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ వేసారు. అధ్యక్షుడు మూలి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు యంజాల వినోద్, ప్రధాన కార్యదర్శి పంది సుధాకర్, కోశాధికారి మూలి ఆనంద్, ప్రచార కార్యదర్శి బైండ్ల యాదగిరి, అధికార ప్రతినిధి కందికంటి ఆనంద్, కార్యదర్శి మూలి పవన్, సలహాదారులు కందికంటి రాందాస్, యంజాల యాదయ్య, గుండ్రంపల్లి రాములు, యంజాల చంద్రకాంత్, ముచ్చర్ల వెంకటరమణ, యంజాల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిసి బస్ డిపో నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి





**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్**

ఏటూరునాగారం, జూలై 05 (తీన్మార్ న్యూస్): ఆర్.టి.సి. బస్ డిపో నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.ఆర్టిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరునాగారం మండల కేంద్రంలో పాత టీజీ ఆర్టీసీ బస్టాండ్‌ను ఆర్టీసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డి పోలో కావలసిన బంకు, వాహనాల సర్వీసింగ్ షెడ్, సీసీ రోడ్డు తదితర డిజనింగ్ నమూనా ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఆర్.టి.సి. ఈ ఈ భాస్కర్, డి ఎం సురేష్, డి టి రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల రుణమాఫీతో రైతన్నల గుండెకు హత్తుకోనున్న కాంగ్రెస్

**– తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోనున్న ముఖ్యమంత్రి**

**– రాష్ట్రంలో ఆగస్టు 15 లోపు వ్యవసాయ రుణాలను రుణ విముక్తుల్ని చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**– 31వేల కోట్ల నుండి 34 వేల కోట్ల భారం ప్రభుత్వం పై పడుతున్నా రైతన్నలను రుణ విముక్తున్ని చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం**

**– టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ కేశం నాగరాజు గౌడ్**



ఆత్మకూర్, జులై 05(తీన్మార్ న్యూస్): రెండు లక్షల రుణమాఫీతో రైతన్నలు గుండెకు కాంగ్రెస్ పార్టీ హత్తుకోనున్నదని టిపిసిసి అధికార ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర కళ్ళు గీత రాష్ట్ర కన్వీనర్ కేశం నాగరాజ్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతన్నలకు 2 లక్షల రైతు రుణమాఫీ ప్రకటనను తెలియజేయడంతో ఈ శుభవార్తను రైతులందరు హర్షిస్తున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తరపు నుండి మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందించిన సమాచారం మేరకు నియోజకవర్గంలోని మండలలలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ అందించి మండల ప్రజలకు శుభవార్తను తెలియజేద్దామని పిలుపునివ్వడంతో ఏమాత్రం ఏమరపాటు చేయకుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరు మండల కేంద్రంలో ఐక్యమవడంతో తెలంగాణ రైతన్నల రెండు లక్షల రుణమాఫీ పై అధిష్టానం తెలియజేసిన సంతోషకరమైన శుభవార్తన ప్రజలకు తెలియజేయడానికి ప్రతి ఒక్కరిధిగా బాధ్యతగా సమాచారం ప్రజలకు, రైతులకు వెంబడే అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేశం నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ 2 లక్షల రైతు రుణమాఫీ పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మండల నియోజకవర్గ ప్రజలందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ నాగరాజు గౌడ్ మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచిన రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నిలబెట్టుకుంటున్నారని గత ఆరు నెలల క్రితం రుణమాఫీ పై కేంద్ర అధిష్టాన అతిరథ మహారథులు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని తెలంగాణ రైతుల కలను నెరవేర్చబోతున్నందుకు కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి చేస్తున్న కృషి కాంగ్రెస్ పార్టీకి ఎంతో గర్వకారణం అని కేశం నాగరాజ్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రైతులను రెండు లక్షల రుణమాఫీ చేసి రుణ విముక్తుల్ని చేయడానికి పూనుకున్నదని తెలంగాణలో మొత్తం 31వేల కోట్ల నుండి 34 వేల కోట్ల వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతన్నలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా సచివాలయంలో నిర్వహించిన క్యాబినేట్ సమావేశంలో 1ఏక కాలములో రూ.2 లక్షల రుణమాఫీని చేయడము జరుగుతున్నది. రైతు రుణమాఫీకి 12/12/2018 నుండి 09/12/2023 మధ్య కాలములో ఋణము తీసుకున్న వారు రుణమాఫీకి అర్హులు ఈ రుణమాఫీని ఆగస్టు 15లోగా చెల్లింపుల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఇట్టి రుణమాఫీ కోసము రూ 31 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వము వెచ్చించనుందని ఆయన తెలియజేశారు. రైతు భరోసా విదివిధానాలపై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యములో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటి రైతు సంఘాలు, రైతు కూలి సంఘాలు, ప్రతి పక్షాలు తదితరులతో చర్చించి జులై 15 నాటికి నివేదికను ఇవ్వనుందన్నారు. దీంతో యావత్ తెలంగాణాలోని రైతన్నలను వ్యవసాయ రుణాల బారి నుండి రుణ విముక్తులను రెండు లక్షల రుణమాఫీతో రైతన్నల గుండెకు కాంగ్రెస్ పార్టీ అతుక్కోవడం ఖాయమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# కౌలు రైతుల, దివ్యాంగుల, సింగరేణి కార్మికుల, ఆశ వర్కర్స్, జీతాలు పెంపుదల పై వినతి పత్రం

**– స్వీకరించిన డా.జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**



వనపర్తి ప్రతినిధి, జూలై 05(తీన్మార్ న్యూస్): కౌలు రైతుల, దివ్యాంగుల, సింగరేణి కార్మికుల సమస్యల గురించి, ఆశ వర్కర్స్ జీతాలు పెంపుదల మరియు వారి సమస్యల గురించి, ప్రజావాణిలో వారిని నేరుగా అడిగి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్.జి.చిన్నారెడ్డి ప్రజా భవన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ప్రతి శుక్రవారం మంగళవారం రోజు నిర్వహిస్తున్న ప్రజావాణికి విచ్చేసిన కౌలు రైతులు మరియు ఆశా వర్కర్లు ఇతర సంబంధించిన అంశాల గురించి నేరుగా బాధితుల వద్దకు వెళ్లి వారి నుండి సమస్యలను తెలుసుకున్నారు. ఐఏఎస్ ఆఫీసర్, నోడల్ అధికారి దివ్య వారి నుండి ఫిర్యాదులను స్వీకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఇది ప్రజా ప్రభుత్వమని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాధితులకు హామీనిస్తూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామని తెలియజేశారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

**– అన్న దాతలకు సత్కారం**



రాజాపేట, జూలై 05(తీన్మార్ న్యూస్): రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద శుక్రవారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని బెజగం అంజయ్య శకుంతల జ్ఞాపకార్థం వారి మూడవ కుమారుడు బెజగం కృష్ణమూర్తి కోడలు పద్మకుమారి లు నిర్వహించారు. 800 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాతలను ఆర్యవైశ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెజుగం కృష్ణమూర్తి, పద్మకుమారి దంపతులు, రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్, బుడమ్మ సత్యనారాయణ, పూసునాల సాయి, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్ర శేఖర్, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీను, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, ఇమ్మడినర్సింలు బెజగం నాగభూషణం, ములుగు సోమలింగం, పారుపల్లి సత్యనారాయణ, సింగారం పెంటయ్య, మార్తా సంతోష్, బుడమ నిశాంత్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. పూర్తి అన్నదానం చేపట్టిన బెజగం కృష్ణమూర్తి పద్మజారాణి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# సొంత నిధులతో విధి దీపాల ఏర్పాటు

### – చేసిన నూతి సైదులు ముదిరాజ్





చిట్యాల, జూలై 05(తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీ 1వ వార్డు శివనేనిగూడెంలో వీధి లైట్స్ రావటం లేదని వార్డు ప్రజలు సామాజిక కార్యకర్త నూతి సైదులు ముదిరాజ్ కి తెలుపగా వెంటనే స్పందించి ఎక్కడెక్కడ లైట్ లు రావడం లేదని వార్డు మొత్తం తనిఖీ చేసి, సమస్య ఉన్న చోట సొంత నిధులతో కొత్త లైట్లు తెప్పించి, దగ్గరుండి సమస్య పరిష్కారం చేశారు. సమస్య ఉన్నదని చెప్పిన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేసినందుకు వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపి అభినందించారు. ఇతని వెంట రుద్రవరం సహదేవులు, నాగేష్, స్వామీ, తదితరులు ఉన్నారు.

# రామన్నపేట తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

### – చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే
### – పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ





భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 05(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎలాంటి పెండింగ్ లేకుండా ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పెండింగ్ లేకుండా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట తహశీల్దార్ లాల్ బహదూర్ రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# దాతల సహకారం మరువలేనిది



రామన్నపేట, జూలై 05(తీన్మార్ న్యూస్): మండలంలోని మునిపంపులలో అంగన్వాడి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపంపుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.స్వామి అన్నారు. దేవిరెడ్డి సావిత్రమ్మ వారి కుమారుడు దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల అభివృద్ధికి వారు చేస్తున్న కృషి అమోఘమని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గోపగోని మహేశ్వరి అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, ఏపీసీ, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్సిసి కి పూర్వ వైభవం తీసుకు రావాలి

### – సామాజిక కార్యకర్త దయానంద్



వనపర్తి ప్రతినిధి, జూలై 05(తీన్మార్ న్యూస్): వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్సిసి. పూర్వ వైభవం రావాలని సామాజిక కార్యకర్త దయానంద్ కోరారు. యువత ను సన్మార్గం లో నడిపించి క్రమశిక్షణ, సమానత్వం మరియు సేవాభావం తో పాటు దేశభక్తి ని విద్యార్థిదశ నుంచి నేర్పించే యన్.సి.సి. ని అధికారులు పట్టించుకోక పోవడం బాధకరం తెలిపారు.వనపర్తి జిల్లా ప్రాధాన పట్టణంలో యన్.సి.సి కి ఇంచార్జ్ లు లేకపోవడం అనడం హాస్యపదం. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సీనియర్ ఫాకల్టీ ఉన్నారు. వ్యతిగత కారణా ల రిత్యా ఇంచార్జ్ లను నియమించక పోవడం తో గత సంవత్సరం యన్.సి.సి సెలక్షన్స్ జరగలేదు. దీని ద్వారా చాలా వరకు విద్యార్థులు యన్.సి.సి. కి(బి సర్టిఫికెట్)అర్హత పరీక్ష కు దూరంమయ్యారాన్నారు. ఈ సర్టిఫికెట్ వల్ల ప్రభుత్వ ఉద్యోగాలో మరియు ఉన్నత విద్యలో రిజర్వేషన్ కోట వస్తుంది. గత సంవత్సరం విద్యార్థులు "బి" సర్టిఫికెట్ నష్ట పోయారని, విద్యార్థులు గత సంవత్సరం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివెళ్లిన ధర్నా చేసిన అధికారులలో చలనం లేదని తెలుపుతున్నారు. విద్యార్థుల భవిష్యత్ పట్ల నిర్లక్ష్యం వహించకుండా పాలకులు దృష్టి సాగించాలని ప్రభుత్వాన్ని పత్రిక, మీడియా ల ద్వారా కోరారు.

# భువనగిరి జెడ్పీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్

### – బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ హనుమంతు కే. జేండగే



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 05(తీన్మార్ న్యూస్): జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రజా పరిషత్ పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో జిల్లా కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన దృష్ట్యా జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కు కేటాయించబడిన ముగ్గురు విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లకు రికార్డ్ అసిస్టెంట్ పదోన్నతి ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్.శోభారాణి, డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ సూపర్డెంట్లు కే. రమేష్ రెడ్డి, సుధాకర్, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు.

# అద్వాన్నంగా మారిన రోడ్లు.. ప్రమాదకరంగా మారిన గుంతలు

### – ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు..
### – గుంతల మయంగా బైపాస్ రోడ్ కూడలి..
### – కొత్తగా నిర్మించిన రోడ్ లన్ని గుంతల మాయం



భగత్ నగర్: కరీంనగర్ నగరం లోని రోడ్ల పరిస్థితి అద్వానంగా మారింది. వర్షాకాలం చినుకు పడితే చాలు చెరువులను తలపించే విధంగా తయారయ్యింది. కేబుల్ బ్రిడ్జి ను కమాన్ రోడ్ తో అనుసంధానించే క్రమంలో లక్షల రూపాయలు వెచ్చించి నూతనంగా రోడ్ లు వేశారు. ఐతే అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా, పలు మరమ్మతుల కారణంగా విలువైన రోడ్లు ధ్వంసం అవుతున్నాయి. ప్రమాదకరంగా మారిన గుంతలు.. ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు హౌసింగ్ బోర్డు చౌరస్తా లో ఏర్పాటు చేసిన కూడలి అనుకోని పైప్ లీకేజీ మరమ్మతు కోసం తవ్విన గుంతను పూడ్చకపోవడం తో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.నలు దిక్కుల నుండి వచ్చి పోయే వాహన దారులే కాక ,సమీపం లోని వైన్స్ కు వచ్చి మద్యం సేవించే మందు బాబులకు యమ పాశంగా తయారయ్యింది.దీనికి తోడు వర్షాలు కురిస్తే గుంతల్లో నీరు నిండిపోయి దోమల బెడద కు నిలయంగా మారింది.ఇదే కాక పలు చోట్ల నీటి పంపిణి పైప్ లీకేజీ ల కారణంగా గుంతలు తవ్వడం ,పని అయ్యాక వాటిని పూడ్చకుండా వదిలెయ్యడం తో ప్రజలు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల మయంగా బైపాస్ రోడ్ కూడలి..

రోడ్లు ఘనం వేగ నియంత్రికలు శూన్యం

కేబుల్ బ్రిడ్జి పనుల్లో భాగంగా బైపాస్ రోడ్ కూడలిని అభివృద్ధి చేసి మరోసారి రోడ్ వేశారు. రోడ్ వేసి ఏడాది కాకముందే పెద్ద పెద్ద గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం ఓవర్లోడ్ తో ప్రయాణించే లారీ లు, ట్రక్ లతో పరిస్థితి మరింత జటిలంగా తయారయ్యింది. ఇప్పటికీ కూడలి కి ఇరువైపులా వేగ నియంత్రికలు లేకపోవడం తో వాహన దారులు అతివేగం తో ప్రయాణించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ ల మరమ్మతు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రియుడి వేధింపులు తాలలేక ప్రియురాలు ఆత్మహత్య

మహబూబాబాద్: ప్రియుడి వేధింపులు తాళలేక ప్రియురాలు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జెండాల గడ్డ తండా గ్రామ పంచాయితీ పరిధిలోని అముదాల గడ్డ తండా లో చోటు చేసుకుంది. బాధిత బందువులు తెలిపిన వివరాల ప్రకారం బాదవత్ అనుష(20) అదే తండా కు చెందిన భూక్యా సురేష్ అనే వివాహితుడితో ప్రేమలో పడిందని అన్నారు. విషయం అనుష పెద్దలకు తెలియడం తో పెళ్లికి నిరాకరించారు. దీంతో సురేష్ నాతో ఉండాలని నిత్యం వేధించడం తో పాటు భౌతిక దాడులు చేయడం తో అనుష ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులూం

### -అటకెక్కిన జీవో ఎంఎస్ నెంబర్..1
### -ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారడం లేదు.
### -టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు సెలవులు లేవు ఆదివారాలు సైతం పాఠశాలకు రావాల్సిందే
### -వేతనాలు పెంచరు.వేతనానికి తగ్గ పిఎఫ్, ఈఎస్ఐ ఇవ్వరు

కరీంనగర్: విద్యా సంవత్సరం ఆరంభం కాగానే పిల్లలు ఆటా, పాటలకు స్వస్తి చెప్పి ఇక బడికి పయనం. ప్రయివేటు స్కూళ్ల విద్యార్థులకు పుస్తకాల మోత. తల్లిదండ్రులకు ఫీజుల వాత. ఫీజుల వడ్డింపులు. ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా అంటే లేదనేచెప్పాలి. బోధన బోధనేతర సిబ్బంది ఆదివారాలు సైతం పాఠశాలకు రావాల్సిందే ప్రభుత్వ సెలవు దినాల్లో పాఠశాలకు రావాల్సిందే నిబంధనల ప్రకారం వారికి ఇవ్వవలసిన సెలవులను ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఇవ్వకుండా నరకయాతనకు గురిచేస్తున్నారు. ఉపాధ్యాయులకు విశ్రాంతి లేక అనేక రోగాల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నారు. మా గోడును పట్టించుకునే వారు లేరా అని ఆవేదనకు గురవుతున్నామన్నారు. యాజమాన్యాలు పైగా ఏప్రిల్, మే, జూన్ వచ్చిందంటే చాలు ప్రయివేటు విద్యాసంస్థల ప్రకటనల జోరు. పట్టణాల్లో ఎటు వైపు తలెత్తి చూసినా విద్యా సంస్థల హోర్డింగులే. 'మాది స్టేట్ ర్యాంక్ అంటే మాది స్టేట్ ర్యాంక్' అని, మాకు ఇన్ని ర్యాంక్‌లు అన్ని ర్యాంక్‌లని ప్రచార హోరు తప్ప ఏఒక్క విద్యా సంస్థ తమ సంస్థలోని మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత? ర్యాంకుల స్థాయి ఎంతనేది ఎవరికీ తెలియదు. దీన్ని కూడా విద్యాశాఖ నియంత్రించడం లేదంటే ఏమనుకోవాలి? పాఠశాల విద్యకు, నిర్దిష్టమైన ఫీజు విధానం లేదు. విద్యారంగ నిపుణులు, విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్స్ ఒత్తిడితో ప్రయివేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణ విధివిధానాలపై వేసిన తిరుమలరావు కమిటీ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం బయట పెట్టలేదు. ఆయా విద్యా సంస్థలు ఇప్పటికే వసూలు చేస్తున్న ఫీజులు ఏ స్థాయిలో ఉన్నాయి. వాటికి ఉన్న ప్రమాణాలు ఏమిటి? ఇప్పటికే అసాధారణంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలలో ఫీజు తగ్గింపు చర్యలు తీసుకుంటారా లేదా అనే అంశాలు వెల్లడి కాలేదు. పాఠశాల విద్యలో ప్రయివేటు విద్యా సంస్థలు ఫీజు స్ట్రక్చర్ ఎలా ఉండాలో ఉన్నంతలో శాస్త్రీయం గా విద్యాశాఖ జీఓ నెం.1లో స్పష్టంగా పేర్కొంది. ఈ జీఓను అమలు చేయకుండా తెలంగాణ సర్కార్ కాలయాపన చేస్తున్నది. విద్యాశాఖ జీఓ ఎంఎస్ నెంబర్1, మెమో నెంబర్.6986/ఎస్ఈ జెన్./2023, తేదీ: 31.08.2023 ప్రకారం విద్యా సంస్థలోని ప్రతీ బ్రాంచ్‌లో పాలకవర్గం ఏర్పడాలి. 8 మందితో కూడిన పాలకవర్గంలో విద్యా సంస్థ చైర్మన్ అధ్యక్షులుగా, విద్యాసంస్థ సెక్రెటరీ/ కరస్పాండెంట్ మేనేజర్ గా, ప్రిన్సిపాల్/ హెడ్మాస్టర్, బోధన సిబ్బంది వారిలో ఎంచుకున్న ప్రతినిధి ఒకరు, పేరెంట్–టీచర్స్ కమిటీ నుండి ఒకరు విద్యార్థుల తల్లిదండ్రులలో నుండి జిల్లా విద్యాధికారిచే నియమించబడిన చదువుకున్న తల్లి ఒకరు ఉండాలి. పాలకవర్గం సంవత్సరంలో కనీసం మూడు సార్లు సమావేశం కావాలి. మొదటి సమావేశం విద్యా సంవత్సరం ప్రారంభమైన వారం రోజుల్లో జరగాలి. పాలకవర్గమే ఫీజులు నిర్ణయించాలి. ఫీజులు నిర్ణయించేటప్పుడు బోధన, బోధనేతర సిబ్బంది వేతనాలు, సౌకర్యాలు, స్కూలు నిర్వహణ ఖర్చులు, స్కూలు అభివృద్ధి ఖర్చులను పరిగణంలో ఉంచుకొని ఫీజుల స్ట్రక్చర్ తయారు చేయాలని ఉన్నప్పటికీ దీనిపై నిర్దిష్టమైన కార్యచరణ రూపుదాల్చింది లేదు. జిల్లా కలెక్టర్ లేదా తాను సిఫార్సు చేసిన అధికారి, జిల్లా విద్యాధికారి, జిల్లా ఆడిట్ అధికారులతో కూడిన డిస్ట్రిక్ ఫీజు రెగ్యులేషన్ కమిటీ (డీఎఫ్ఆర్సీ) స్కూల్ గవర్నింగ్‌బాడి ప్రతిపాదించిన ఫీజు స్ట్రక్చర్‌ను, తల్లిదండ్రులు విన్నపాన్ని పరిగణలోకి తీసుకోని ఫీజులను ఫైనల్ చేయాలి. డీఎఫ్ఆర్సీ నిర్ణయించిన ఫీజులనే ప్రతి ప్రయివేటు స్కూల్ యాజమాన్యం వసూలు చేయాలి. విద్యా సంస్థ ప్రతి బ్రాంచ్‌కు సంబందించిన ఆర్థిక లావాదేవీలు నిర్దేశిత ఫారంలో సంబందిత విద్యాధికారికి ఇవ్వాలి. సెప్టెంబర్ 30 చివరి గడువుగా ప్రతీ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అకౌంట్స్ స్టేట్‌మెంట్ చార్టర్డ్ అకౌంటేంట్ చేత ఆడిట్ చేసిన రిపోర్ట్‌ను విద్యాధికారికి ఇవ్వాలి. ఇది ఏ ఒక్క విద్యాసంస్థలోనూ అమలవ్వడం లేదు. బోధనా, బోధనేతర సిబ్బందిని "స్టాఫ్ సెలక్షన్ కమిటీ" ద్వారా నియమించాలి. పోస్టుల వివరాలు సర్క్యులేషన్ అధికంగా ఉన్న కనీసం రెండు తెలుగు దినపత్రికలలో ప్రకటనలివ్వాలి. పోస్టుల భర్తీకి సంబంధిత విద్యాధికారి అనుమతి తీసు కోవాలి. ఇవేవీ ఆచరణలో అమలు కావడం లేదు. ఫీజుల వసూలు, మౌలిక వసతుల కల్పనా తదితర అంశాలపై జీఓలో పేర్కొన్న విధంగా అమలు చేయాలనీ, అందుకు జిల్లా విద్యాధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యా శాఖ మెమో.నం.6986/ ఎస్ఈ.జెన్./2023, తేదీ: 31.08.2023 ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. విద్యార్థుల నుండి వసూలు చేసే ఫీజులలో 50శాతం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌నకు వేతనాలు చెల్లించాలి. 15శాతం ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితరాలకు వినియోగించాలి. బిల్డింగ్ రెంట్, కరెంటు, వాటర్ బిల్లులు, లైబ్రరీ బుక్స్, ల్యాబ్, కెమికల్స్, ఆడిట్, ఆఫీసు తదితర నిర్వహణ ఖర్చులకు 15శాతం మాత్రమే వినియోగించాలి. మరొక 15శాతం స్కూల్ అభివృద్ధికి అదనపు రూమ్‌ల నిర్మాణం, ల్యాండ్ కొనుగోలు, కొత్త కోర్సులు, సెక్షన్స్ కోసం వినియోగించుకునే వీలుంది. స్కూల్ యజమాన్యం 5శాతం మాత్రమే లాభాలు తీసుకోవాలి. టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు ప్రస్తుతం ఉన్న వేతనాలను పెంచడానికి అవకాశం ఉన్నది. ఇంత తీవ్రంగా ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు దోపిడి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. పీఎఫ్, బోనస్, గ్రాట్యుటీ:– ఫీజులో 15% తో రూ.31లక్షల 50 వేల పీఎఫ్, బోనస్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి చట్టబద్ధ సౌకర్యాలకు చెల్లించాలి. కానీ ఒక అంచనా ప్రకారం 30 నుండి 35శాతం మాత్రమే వేతనాలు, సౌకర్యాల కోసం చెల్లిస్తున్నారు. సంవత్సరంలో 12నెలలకు వేతనాలు చెల్లించ వలసి ఉండగా, చాలా యాజమాన్యాలు పది నెలలకు మాత్రమే వేతనాలు ఇస్తున్నాయి. ఫీజులలో స్కూల్ యజమాన్యం 5శాతం మాత్రమే లాభాలు పొందాలి. కానీ కొన్ని స్కూల్ యాజమాన్యాలు ప్రతీ సంవత్సరం 30 నుండి 40శాతం లాభాలు గడిస్తూ విద్యాసంస్థల యాజమాన్యం తెలంగాణ వ్యాప్తంగా 50 నుండి 60 బ్రాంచీలు ప్రారంభించి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ట్యూషన్ ఫీజు సంవత్సరానికి లక్ష, ఆపైన వసూలు చేస్తున్న రిజిస్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, వ్యాన్ ఫీజు, యూనిఫాం, షూస్, పుస్తకాల ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. ఎంత ఎక్కువ డబ్బులు స్కూల్ ఫీజులకు చెల్లిస్తే అంత గొప్ప చదువును తమ పిల్లలకు చదివిస్తున్నట్లు భావిస్తున్న మధ్య తరగత మనస్తత్వాన్ని విద్యాసంస్థలు బాగా సొమ్ము చేసుకుంటున్నాయి. విద్యను మంచి లాభసాటి వ్యాపారంగా భావిస్తున్న పలు సంస్థలు క్వాలిఫైడ్ టీచర్స్ ను నియమించడం లేదు. మరి కొన్ని సంస్థలు తమ ఫ్యాకల్టీకి లక్షల్లో వేతనం ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నాయి. విద్యారంగ నిపుణులు, ప్రభుత్వ శాఖలు నిర్దేశించిన కాలిఫైడ్ ఫ్యాకల్టీ కావాలి కానీ, లక్షల్లో వేతనం ఇస్తే మాత్రం విద్యార్థులకు అదనంగా బోధించేదేముంటుంది? బోధన పద్ధతితోపాటు విద్యార్థుల గ్రహణశక్తి చాలా ముఖ్యమైనదని నిపుణులు చెబుతున్నారు. గ్రహణశక్తి పెంపొంద డానికి ఆహారం, ఆరోగ్యం, గాలి, వెలుతురు, శబ్దం, పరిసరాల తోపాటు సామాజిక ప్రభావం కూడా ఉంటుంది. ఇవేమీ మార్చకుండా భవి భారత పౌరులను యంత్రాలు గా మార్చడం వలన ప్రయోజనం శూన్యం. హైదరాబాద్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆందోళనలు పోరాటాలు చేస్తున్నారు. కొన్ని ముఖ్యమైన విద్యా సంస్థలలో ఫీజులను పెంచకుండా నిరోధించే ప్రయత్నం కూడా చేశారు. అందరూ ఆదిశగా ఆలోచించి అడుగేస్తే విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణపై ప్రభుత్వంపై ఒత్తిగి పెరిగే అవకాశం ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా.... ఒకరు మృతి



గరిడేపల్లి, జూలై 05(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎల్బీనగర్ గ్రామానికి చెందిన రెడపంగు నాగయ్య తండ్రి గురవయ్య వయసు 42 సం" అను అతను తన వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ తో తన పొలం దున్ని పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో పదవ నెంబర్ కాలువపై ట్రాక్టర్ అదుపుతప్పి కలవలోకి ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో అతని తలకు బలమైన గాయాలు కావడంతో హుజూర్నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం సూర్యాపేటలోని హాస్పిటల్ కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించినాడని మృతుని భార్య లక్ష్మీ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ ఈట సైదులు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు కలరు.

# లైన్ లో మరో ఎనిమిది మంది...

హైదరాబాద్, తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు తిరుగులేని శక్తిగా చక్రం తిప్పిన బీఆర్ఎస్? ఓటమి తర్వాత పరిస్థితులు మారిపోతున్నాయి. పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో సంక్షోభం నెలకొనే పరిస్థితులు ఉన్నాయి.గడిచిన వారం రోజుల్లో ముగ్గురు ఃఖీా శాసనసభ్యులు పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. తాజాగా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిచిన కాలె యాదయ్య హస్తం కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే.జూన్ 21వ తేదీన బాన్సువాడకు చెందిన రాష్ట్ర అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఆ రెండు రోజులకే జగిత్యాల నుంచి గెలిచిన డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ కూడా బీఆర్ఎస్ పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. దీంతో కేవలం వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీని వీడారు.గత నవంబర్ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపాలైంది. కేవలం 39 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఇక ఇటీవలే జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పూర్తిగా తేలిపోయింది. ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత? ముగ్గురు ఃఖీా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. వీరిలో ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్, స్టేషన్ ఘన్పూర్ నుండి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి గెలిచిన తెల్లం వెంకట్ రావు ఉన్నారు. తాజా ఫిరాయింపులతో కలిపి మొత్తం ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు? కాంగ్రెస్ పార్టీలో చేరారు.జూలై రెండో వారంలో బడ్జెట్ సమావేశాలకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఆ లోపే మరో ఎనిమిది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని ఆ పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత చెప్పారు.పటాన్ చెరు నియోజకవర్గం నుంచి గెలిచిన గూడెం మహిపాల్ రెడ్డి హస్తం పార్టీ పెద్దలతో సంప్రదింపులు చేస్తున్నట్లు సదరు సీనియర్ నేత తెలిపారు. గత మూడు రోజులుగా ఆయన ఢిల్లీలోనే ఉన్నారని? చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఆయన చేరికకు సంబంధించి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాలేదని చెప్పుకొచ్చారు.ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుతో తెలంగాణ అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ బలం 71కి చేరుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో 64 మంది ఎమ్మెల్యేలను గెలుచుకున్న ఆ పార్టీ? కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా గెలిచింది."రాబోయే నాలుగున్నరేళ్లలో ప్రభుత్వానికి ఎలాంటి ముప్పు వాటిల్లోద్దని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రభుత్వాన్ని సుస్థిరం చేసుకునేందుకు వీలైనంత ఎక్కువ మంది ఎమ్మెల్యేలను ఆకర్షించటమే లక్ష్యంగా పెట్టుకుంది. ఫిరాయింపుల నిరోధక చట్టంలోని నిబంధనలను వర్తించకుండా ఉండాలంటే? కనీసం 26 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తీసుకోవాల్సి ఉంటుంది" అని రాజకీయ విశ్లేషకుడు మహ్మద్ జకీర్ అభిప్రాయపడ్డారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా సమర్థించుకుంటున్నారు. 'ఆరు నెలల్లో మా ప్రభుత్వాన్ని కూల్చివేస్తానని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ చెప్పారు. భారతీయ జనతా పార్టీ నాయకులు మా పార్టీ ఎంతో కాలం నిలవదని అంటున్నారు. మేం ఎందుకు మౌనంగా ఉండాలి? మా ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలి కదా' అని గురువారం న్యూ ఢిల్లీలో మాట్లాడుతూ సమాధానమిచ్చారు.గత వారం ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన వెంటనే? కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో మిగిలిన ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. భవిష్యత్తుపై భరోసా ఇస్తూ పార్టీలోనే ఉండాలని కోరారు. పోయినవాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు."ఈ ఫిరాయింపులతో కలవరపడాల్సిన అవసరం లేదు. నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. ఇలాంటి నాయకులపై ఆందోళన విరమిద్దాం. ఈ ఫిరాయింపుదారుల స్థానంలో మంచి నాయకులను తయారు చేసే సత్తా పార్టీకి ఉంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సత్తా బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది" అని కేసీఆర్ చెప్పుకొచ్చారు.ఓవైపు కేసీఆర్ తో సమావేశాలు నిర్వహిస్తూనే? మరోవైపు పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరిపోతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారగా? మరికొంతమంది కూడా అదే బాటలో వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# ఉత్కంఠంగా మారుతున్న అమెరికా ఎన్నికలు

## తేలిపోయిన బైడెన్...

న్యూఢిల్లీ, అమెరికా అధ్యక్షుడు.. నిజానికి ప్రపంచానికి పెద్దన్న లాంటి పదవి అది. ప్రపంచ స్థితిగతులను మార్చే పవర్ ఆ కుర్చీకి ఉంటుంది. మరి అలాంటి కుర్చీ కోసం ఇప్పుడు ఇద్దరు ఉద్ధండ పిండాలు పోటీ పడుతున్నాయి. ముందు చూస్తే నుయ్యి.. వెనక్కి చూస్తే గొయ్యి.. అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఒకరిపై ఉన్న అయిష్టంతో మరొకరిని సపోర్ట్ చేసే పరిస్థితి కూడా లేదు. దీంతో ఇప్పుడు యూఎస్ పాలిటిక్స్‌లో ఏం జరుగుతుందో అస్సలు అర్థం కాని పరిస్థితి.జో బైడెన్.. అమెరికా అధ్యక్షుడు.. వయసు 81 సంవత్సరాలు.. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి. దారుణమైన విషయమేంటి అంటే ఇప్పుడు మళ్లీ అధికార కుర్చీ ఎక్కి కూర్చోని ప్రపంచాన్ని శాసించాలని ఉవ్విళ్లూరుతున్నాడు. అమెరికాలో ఓ మంచి సాంప్రదాయం ఉంది. అధ్యక్ష స్థానానికి పోటీ పడే అభ్యర్థులు వివిధ అంశాలపై బహిరంగంగానే డిస్కస్ చేస్తారు. ఈ సారి కూడా అదే జరిగింది. ఈ డిబెట్‌లో అత్యంత దారుణంగా ఫెయిల్ అయ్యారు బైడెన్. ట్రంప్‌తో డిబేట్ చేసే సమయంలో బైడెన్ మాటలు తడబడ్డాయి. ఆలోచనలు ఎక్కడో ఉన్నాయి.. మాటలు మరోలా ఉన్నాయి. మధ్యమధ్యలో మర్చిపోతున్నారు.. నిద్రపోతున్నారు. మొత్తం 18 నిమిషాల 26 సెకన్ల పాటు మాట్లాడారు బైడెన్. కానీ ఓవరాల్‌గా ట్రంప్ ముందు తేలిపోయారు బైడెన్.ఇప్పుడే కాదు.. బైడెన్‌పై మొదటి నుంచి అనేక విమర్శలు ఉన్నాయి. నడుస్తూ పడిపోవడం.. చేసిన పనులనే మళ్లీ చేయడం.. ఎవ్వరూ లేని వైపు తిరిగి అభివాదం చేయడం. ఇలా అనేక ఘటనలు జరిగాయి. నిజానికి ఆయన అడ్మినిస్ట్రేషన్‌పై అంత వ్యతిరేకత లేదు. కానీ వయసును దృష్టిలో ఉంచుకొని అయినా తాను పోటీ నుంచి తప్పుకుంటే బెటర్ అనే డిమాండ్లు వచ్చాయి. కానీ వీటన్నింటినీ బైడెన్ అస్సలు పట్టించుకోలేదు. తానే మళ్లీ పోటీకి దిగుతానని మంకు పట్టు పట్టారు. ఇప్పుడలా డిమాండ్ చేసిన వారికి ఈ డిబెట్ ఓ గోల్డెన్ చాన్స్‌ను ఇచ్చింది. ఇప్పుడైనా డెమోక్రటిక్ పార్టీ తమ అభ్యర్థిని మార్చాలన్న డిమాండ్ పెరిగింది. సొంత పార్టీలో కూడా ఆయనకు వ్యతిరేకంగా గొంతు లేవడం ప్రారంభమైంది. ఆయన అమెరికాకు మేలు చేయాలనుకుంటే వెంటనే పోటీ నుంచి తప్పుకోవాలంటున్నారు. కానీ అటు బైడెన్ కానీ.. ఇటు డెమోక్రటిక్ పార్టీ పెద్దలు కానీ ససేమిరా అంటున్నారు.ఇది చాలదన్నట్టు బైడెన్ మరో మహత్తర కార్యక్రమం నిర్వహించారు. జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు నార్త్ కాలిఫోర్నియాలో ఎన్నికల సభ నిర్వహించారు. అందులో చాలా గట్టిగా మాట్లాడారు బాగుంది. అలా మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. నేను ఇదివరకులా నడవలేను.. సాఫీగా మాట్లాడలేదను. గతంలో లాగా చర్చలో పాల్గొనలేను అంటూ ఫ్లోలో వెళ్లిపోయారు. దీంతో డ్యామేజీ కంట్రోల్ అవ్వడం అంటుంచి.. మరింత డ్యామేజీ జరిగిందిబైడెన్‌కు డిమెన్షియా ఉంది. ఆయన మెదడు పనితీరు దెబ్బతిన్నది. అందుకే ఆయన స్థానాన్ని కమలా హారిస్‌కు ఇవ్వాలి. ఇవీ ఆ పార్టీలో ఉన్నవారి నుంచి వినిపిస్తున్న డిమాండ్లు. నిజానికి అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థిని అధికారికంగా కన్ఫామ్ చేసేందుకు డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధులు షికాగోలో భేటీ కానున్నారు. ఆగస్టు 19-22 మధ్య ఈ భేటీ ఉంటుంది. అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని దక్కించుకోవాలంటే 1975 మంది మద్దతు అవసరం. కానీ బైడెన్‌కు ఏకంగా 3 వేల 894 మంది మద్దతు ఉంది. అయితే ఈ లెక్క మారుతుందా? లేదా అనేది చూడాలి.బైడెన్ పంచాయితీ ఇలా ఉంటే ట్రంప్‌ది మరో లెక్క.. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి అయిన డొనాల్డ్ ట్రంప్ వయసు 78 సంవత్సరాలు. ఈయన డిబెట్‌లో 23 నిమిషాలు మాట్లాడారు.

చాలా విషయాల్లో బైడెన్‌ను తన మాటలతో ఇరుకునపెట్టారు ట్రంప్. నిజానికి వోకల్ ఫర్ లోకల్ అనే స్టైల్‌లో ఉంటుంది ట్రంప్ విధానాలు. అమెరికన్ ఫస్ట్ అనేది ఆయన పాలసీ. అయితే ఆయన హయాంలో కొన్ని వివాదస్పద నిర్ణయాలు తీసుకున్నారు. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపారు. రష్యా-ఉక్రెయిన్ వార్‌పై ట్రంప్, బైడెన్ భిన్నాభిప్రాయాలు చెప్పగా.. హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం విషయంలో మాత్రం ఇద్దరు నేతలు ఇజ్రాయెల్‌కే సపోర్ట్ చేశారు. అయితే ఈ డిబేట్ తర్వాత బైడెన్‌కు రేటింగ్ తగ్గిపోయింది. ట్రంప్ కంటే బైడెనే ముందున్నారు.సెప్టెంబర్ 27న మరో ట్రంప్, బైడెన్ మధ్య డిబేట్ జరగనుంది. మరి అప్పుడు ఇంకెన్ని చిత్రాలు చూడాల్సి వస్తుందో చూడాలి. కానీ ఈలోపు చాలా విషయాలు జరిగే అవకాశం ఉంది. ఒకటి బైడెన్ అభ్యర్థిగా ఉండొచ్చు.. ఉండకపోవచ్చు. ఒకవేళ ఉంటే మాత్రం అది ఖచ్చితంగా ట్రంప్‌కు అనుకూలమైన విషయమే. ఇక రెండోది జులై 11న పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్ కేసులో ట్రంప్‌కు శిక్ష ఖరారు చేయనుంది. కోర్టు ఎలాంటి శిక్ష వేస్తుంది అనే దానిపై ఆయన భవితవ్యం ఆధారపడి ఉంది.

# ముగ్గురు డ్రగ్ పెడ్లర్స్ అరెస్టు

సికింద్రాబాద్: ఖార్ఖాన పోలీసులతో కలిసి ఆంటీ నార్కోటిక్ పోలీసులు డ్రగ్స్ వాడుతున్నారన్న సమాచారంతో కాలేజ్ విద్యార్థులను అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. వారిచ్చిన రి సమాచారంతో ముగ్గురు పెడ్లార్స్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నార్త్ జోన్ డిసిపి రేష్మి పెరుమాళ్ తెలిపారు. అంటీ నార్కోటిక్ బ్యూరో డీసీపీ రాజ్ చైతన్య మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ధ్యేయం. డ్రగ్స్ సరఫరా చేయడమే కాదు వాడడం కూడా నేరమే. డ్రగ్స్ కు బానిసలైన వారిని గుర్తించి వారిలో మార్పు తీసుకు రావడం కోసం ప్రయత్నం. దీనిలో ప్రతి ఒక్క పౌరుడి సహకారం అవసరం. తమ విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడితే కలశాల యాజమాన్యాలు కూడా బాధ్యులు అవుతారు. వారి కాలశాల విద్యార్థులు వాటికి అలవాటు పడుతుంటే వారు ఏమి చేస్తున్నారనే ప్రశ్న ఉత్పన్నం కాకుండా చూడాలి. మీకు ఎటువంటి సమాచారం ఉన్న మాకు సమాచారం ఇవ్వండి. విద్యా సంస్థలు అన్ని కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కలశాలలో ఇవ్వి దొరికితే కలశాల పై చర్యలతో పాటు గుర్తింపు కూడా రద్దు చేస్తాము. ప్రజలలో చైతన్యం తీసుకు రావడం కోసం చిత్రం కూడా తీయనున్నాము. డ్రగ్స్ పై అందరం కలసి యుద్ధం చేద్దామని అన్నారు

# దిగొస్తున్న బంగారం ధరలు

ముంబై, దేశంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. దీని ప్రభావం ఏపీ, తెలంగాణలో కూడా కనిపిస్తోంది. ఈరోజు హైదరాబాద్ మార్కెట్లో 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 72,370కు చేరింది. ఇక 10గ్రాముల 22 క్యారెట్ల పసిడి విషయానికి వస్తే రూ. 66,340వద్ద కొనసాగుతోంది. నిన్నటి ధరలతో పోలిస్తే తులంపై రూ. 20 తగ్గుదల కనిపించింది. అలాగే వెండి ధరల్లో కూడా స్వల్ప మార్పులు కనిపించాయి. నిన్న కేజీ వెండి రూ. 96,000కాగా ఈరోజు కిలోపై రూ. 100 పెరిగి రూ. 96,100కు చేరింది. ఇక దేశీయ మార్కెట్లో వివిధ రాష్ట్రాల్లో బంగారం రేట్లలో కూడా చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. దీనికి కారణం అంతర్జాతీయ మార్కెట్లో వడ్డీరేట్లలో మార్పులు, ప్రపంచదేశాల ఆర్థిక మాంద్యం, రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణంలో వచ్చిన మార్పులు అన్నీ వెరసి పసిడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 24 క్యారెట్ల బంగారం ధరలు.. హైదరాబాద్ ? రూ. 72,370 విజయవాడ ? రూ. 72,370 బెంగళూరు ? రూ. 72,370 ముంబై ? రూ. 72,370 కోల్?కత్తా ? రూ.72,370 ఢిల్లీ ? రూ.72,520 చెన్నై ? రూ.73,050 22 క్యారెట్ల బంగారం ధరలు.. హైదరాబాద్ ? రూ. 66,340 విజయవాడ ? రూ. 66,340 బెంగళూరు ? రూ. 66,340 ముంబై ? రూ. 66,340 కోల్?కత్తా ? రూ. 66,340 ఢిల్లీ ? రూ. 66,490 చెన్నై ? రూ. 66,960 కిలో వెండి ధరలు ఇలా.. హైదరాబాద్ ? రూ. 96,100 విజయవాడ ? రూ. 96,100 ముంబై ? రూ. 96,100 చెన్నై ? రూ. 96,100 కోల్?కత్తా ? రూ. 91,600 ఢిల్లీ ? రూ. 91,600 బెంగళూరు ? రూ. 90,600

# అర్హులైన రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: ప్రతి నెలా ఉచిత కోడెల పంపిణీ. నిబంధనల మేరకు అర్హులను కమిటీ ద్వారా ఎంపిక పంపిణీ చేసిన కోడె, ఆవు సంరక్షణ కోసం పకడ్బందీగా అంగికార పత్రం. వేములవాడ ఆలయ గోవుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ - జిల్లా కలెక్టర్. వేములవాడ దేవస్థానం గోశాలలోని కోడెలను అర్హులైన రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తిప్పాపూర్ వేములవాడ దేవస్థానం గోశాల నుంచి రైతులకు ఉచితంగా కోడెల, ఆవుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ.దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు ప్రత్యేక అనుబంధంతో ఎక్కడెక్కడ నుంచో వేములవాడకు వచ్చి తమ ఆకాంక్షలు తీరాలని కోడె కడుతారని తెలిపారు. ప్రతి నిత్యం భక్తుల కోలాహలంతో స్వామి, అమ్మ వార్ల దర్శనం తో పాటు కోడె మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.వేములవాడ దేవస్థానం గోశాలలో 400 గోవుల సామర్థ్యం ఉందని, కానీ ప్రస్తుతం అందులో 1500 పైగా కోడెలు, గోవులు ఉండటం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటిని అర్హులైన పేద రైతులకు, ఇతర గోశాలలకు ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరువతో అర్హులైన పేద రైతులకు కోడెలను అందిస్తున్నామని అన్నారు. గోశాలలో కోడెల సంరక్షణకు వసతులు కల్పనకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని, గోశాలలో అదనపు షెడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. గోశాలలో డ్రైనేజీ వ్యవస్థ ఇతర సౌకర్యాల కల్పనకు దేవాదాయ శాఖ ద్వారా అదనపు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలు, ఆవులు ఇతరత్రా పనులకు వినియోగించుకోకుండా అర్హులకు మాత్రమే అందేలా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వారి ద్వారా లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరిగిందని అన్నారు. వ్యవసాయం చేసే పేద రైతులకు 2 కోడెలను ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. కోడెలను పొందిన రైతులు వీటిని జాగ్రత్తగా దైవ రూపంగా భావించి చూసుకోవాలని, వీటిని ఇతరులకు విక్రయించడానికి వీలు లేదని, సొంత వ్యవసాయానికి మాత్రమే వినియోగించుకోవాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వీటి వినియోగం పై పకడ్బందీ అంగీకార పత్రం రూపొందించామని అన్నారు. అర్హులైన రైతులకు ఉచితంగా కోడల పంపిణీ కార్యక్రమం ప్రతి మాసం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. వేములవాడ దేవస్థానం వద్ద 400 కోడెలు అందుబాటులో పెట్టుకొని మిగిలిన కోడెలను ప్రతి నెలా నిరంతరాయంగా ఉచిత పంపిణీ చేస్తామని అన్నారు. వేములవాడ ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ఆలయ ఈవో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని విప్ సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ. దేవస్థానంలోని కోడెలను పేద రైతులకు ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఒప్పించారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తులు స్వీకరించి, అర్హులైన రైతులను ప్రత్యేక కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో విచారించి ఎంపిక చేసామని అన్నారు. దేవస్థానం గోశాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కోటి 11 లక్షల రూపాయలను మంజూరు చేసిందని, వీటితో గోశాలలో కోడలకు అదనపు షెడ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని, వీటిని ద్వేతగా తిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం రైతులకు కోడెలను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆలయ ఈఓ. వినోద్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతి నిధులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రజా సేవకు విరామం లేదు

**ప్రజా సేవ చేయడంలో ఐదు సంవత్సరాలు కష్టపడ్డా**

**ప్రజలకు సేవ చేయడం చాలా సంతృప్తినిచ్చింది.**

**ఆత్మీయ సమ్మేళనం లో హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస**

హుస్నాబాద్: ప్రజల కోసం పనిచేసే ఏ ప్రజాప్రతినిధికి ప్రజాసేవ చేయడంలో విరామం లేదని ప్రజాప్రతినిధులకు తమ జీవితం ప్రజలకు అంకితం అయ్యేవిధంగా పనిచేశామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక జెడ్పిటిసి ఎంపీపీ మరియు ఎంపీటీసీలకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పరిపాలన నాకు ఎంతో సంతృప్తినిచ్చిందని ప్రజాసేవ చేయడంలో నేను ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఎంతో కష్టపడి పనిచేసి మంచి గుర్తింపు పొందే విధంగా ఒక గిరిజన బిడ్డగా నా వంతు కృషి చేశానని అన్నారు ప్రజా ప్రతినిధులకు ప్రజాసేవ చేయడంలో విరామము లేదని ఎప్పటికీ ప్రజల వద్దకు వెళ్లి ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని అధికారం ఉంటేనే చేస్తామననే ధోరణి లేకుండా అందరూ మానవతా దృక్పథంతో గ్రామాలలో కానీ మండలాలలో కానీ సమస్య ఏక్కడ ఉంటే అక్కడ ప్రజా సమస్యలు తీర్చడానికి నాయకులు ముందుండాలని ఆమె అన్నారు ఈ ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో ప్రజలకు సేవ చేయడం నాకు సంతృప్తినిచ్చిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి ఎంపిటిసిల పోరం అధ్యక్షులు శ్రీనివాస్ మరియు వివిధ గ్రామాల ఎంపీటీసీలు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ పై అవగాహన

## ఏ ఎస్పి అడ్మిన్ సంగుపోగు మహేందర్

మెదక్: జిల్లా ఎస్పి డా.బి.బాలస్వామి ఆదేశాల మేరకు జిల్లా పరిదిలోని మెదక్ పట్టణం లో గల శ్రీచైతన్య భారతి స్కూల్ లో సైబర్ సెక్యూరిటీ డిఎస్పి సుభాష్ చంద్ర భోస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎస్. మహేందర్.. ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎస్.మహేందర్ మాట్లాడుతూ. రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో మెదక్ జిల్లా సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. ఇటీవల చోటు చేసుకుంటున్న సైబర్ నేరాలు పెట్టుబడుల మోసాలు, ఓటీపీ, వీడియో కాల్స్, లోన్ యాప్ లు, ఫెడెక్స్ కొరియర్ పేరుతో జరుగుతున్న మోసాలు తదితరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు పెరుగుతుండటంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో చిన్న చిన్న విషయాలకే తీవ్ర ఒత్తిడి లో క్షణిక ఆవేశం లో మనిషి తనను తాను కంట్రోల్ చేసుకోలేక చనిపోవాలని నిర్ణయం తీసుకుంటారు కానీ తర్వాత తన కుటుంబ సభ్యులు ఎంత బాధ పడేది అర్థం చేసుకోలేరు అని అన్నారు. ఎలాంటి సమస్యనైనా ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. చుట్టుపక్కల గాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ సిఐ నాగరాజు, శ్రీచైతన్య భారతి స్కూల్ జుబెర్ ,సైబర్ క్రైమ్ సిబ్బంది షీ టీమ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంతవరకు రైతు భరోసా రాలేదు

## హరీష్ రావు



సిద్దిపేట: సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిద్దిపేట అర్బన్ రూరల్ నారాయణరావు పేట నంగునూరు... మండల జడ్పిటిసి ఎంపిటిసిల సన్మాన కార్యక్రమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పదవికి విరమణ కానీ ప్రజాసేవకు కాదు. ఐదు సంవత్సరాలుగా ఎంతో కష్టపడుతూ ప్రజలకు సేవ చేసే భాగ్యం మీకు కలిగింది. మీ హయాంలో లో చరిత్ర లో నిలిచి పోయే పనులు ఎన్నో జరిగాయి. పదవిలో ఉన్నప్పుడు ఊరికి ఎంత బాగా పని చేశామనేది శాశ్వతంగా నిలిచిపోతుంది. ముందు ముందు మీకు మరిన్ని మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను. అందరినీ కాపాడుకుంటాను, సముచిత స్థానం కల్పిస్తాను. పదవి ఉన్నా లేకపోయినా సమాన గౌరవం ఉంటుంది. మీ హయాంలో నె సాగు నీటి కల సాకారం అయింది. గ్రామాల్లో పచ్చటి చెట్ల తో స్వాగత తోరణలు స్వాగతం పలికేవి. నేడు చెత్త కుప్పలు స్వాగతం పలుకుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం లో కరెంట్ కష్టాలు. కాలిపోయినా మోటార్లు, ఇన్వెర్టర్స్ కాలం వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం లో పరిపాలన మొద్దు నిద్ర లో ఉంది. ప్రాధాన్యత లేని పాలన ఉంది. కొత్త ప్రభుత్వంలో ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు ఒక రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదు. పంచాయతీ సెక్రటరీలు, స్పెషల్ ఆఫీసర్లు తమ సొంత డబ్బులతో గత ఆరు నెలలుగా పరిపాలన లాగుకొస్తున్నారు. ఇప్పుడు వారు కూడా చేతులెత్తేయడంతో కొన్ని గ్రామాలలో చెత్త సేకరణ, పారిశుధ్యం నిలిచిపోయింది. కాంగ్రెస్ కు ఓటు వేసిన పాపాన ఆత్మహత్య శరణ్యం అనే దుస్థితి లో రైతులు ఆందోళన లో ఉన్నారు. సెల్ఫీ వీడియో తీసుకుంటూ ప్రభాకర్ అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధకరమైన విషయం. బిఆర్ ఎస్ ప్రభుత్వం లో నమ్మకం. భరోసా ఉండే. 24 గంటల కరెంట్, కాలం తో పని లేకుండా కాళేశ్వరం నీళ్లు అందుతాయ్ పంట వేద్దాం అనే నమ్మకం రైతుల్లో ఉండే. పంట వేద్దాం అంటే నీళ్లు లేవు రావు అనే ఆందోళన లో రైతులు ఉన్నారని అన్నారు. మరికొన్ని గ్రామాలలో గత 7 నెలలుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందడం లేదు. రైతులకు దున్నకాలకు, వరి నాట్లకు, ఎరువులకు ఉపయోగపడేలా రైతు భరోసా డబ్బులు ఉండాలి. కానీ ఇప్పటివరకు రైతులకు రైతు భరోసా డబ్బులు రాలేదు. రైతుబంధు డబ్బులలో కోత విధించేందుకే కాలయాపన చేస్తున్నారు. కోత విధించిన సరే ఇచ్చే రైతు బందు ఇవ్వాలి కదా. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముచ్చట లేదు. సర్కారు దావకానాల్లో మందులు లేక బయట మెడికల్ షాపులకు చిట్టీలు రాస్తున్నారు. కెసిఆర్ కిట్ న్యూట్రిషన్ కిట్ బందు పెట్టింద్రు. కాలం కాక, కాలేశ్వరం లో నీళ్లు నింపుతారో లేదో తెలియక రైతులు వరి నారు పోయలేదు గతంలో కేసీఆర్ మీద నమ్మకంతో మొగులు వైపు చూడకుండా వరి నారు పోసేవారు. పెన్షన్లు కూడా సరైన సమయంలో రావడం లేదు ఇప్పటికే రెండు నెలల పింఛన్ పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడు నెలలకే ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరు వచ్చే ప్రభుత్వం మనదే. ప్రతి ఒక్కరూ ప్రజలలో ఉండి సేవ చేస్తే మళ్లీ మీరే గెలిచి ఉన్నత పదవులు పొందే అవకాశం ఉందని అన్నారు. .

# బీఆర్ఎస్ ఆఫీసు కూల్చివేతకు సిద్ధం

వరంగల్, వరంగల్ పార్టీ ఆఫీస్ కు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది.రూ.కోట్లు విలువ చేసే జాగాను అగ్గువకే అప్పజెప్పారని మొదట్లోనే విమర్శలు వినిపించగా, ఆ ఆఫీస్ను అక్కడి నుంచి తరలించాలని స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదుతో వ్యవహారం మరోసారి తెరమీదకు వచ్చింది. ఇప్పుడు ఓరుగల్లులో ఇదే హాట్ టాపిక్ గా మారింది.రెండు రోజుల కిందట నల్గొండ లోని బీఆరెస్ పార్టీ విషయంలోనూ ఇదే తీరుగా ఆరోపణలు రాగా.. మంత్రి కోమటిరెడ్డి దానిని కూల్చేయాల్సిందుగా ఆదేశించారు. దీంతో హనుమకొండ లోని ఆఫీస్ ను కూడా కూల్చేయబోతున్నారనే చర్చ నడుస్తోంది.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఆ పార్టీ జిల్లా ఆఫీస్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ రెండూ బాలసముద్రంలోని సర్వే నెంబర్ 1066లో నిర్మించారు. అక్కడ గజం రూ.75 వేలకు పైగానే పలుకుతుండగా, ప్రభుత్వ స్థలం కావడం, అందులోనూ అప్పుడు అధికారంలో ఉన్న పార్టీ కావడంతో గజం కేవలం రూ.100 కే ఇచ్చేశారు. అంటే దాదాపు రూ.30 కోట్లకు పైగా విలువ చేసే ల్యాండ్ ను కేవలం రూ.4 లక్షలకే అప్పజెప్పినట్లు తెలుస్తోంది.పార్టీ ఆఫీస్ కు స్థలం కేటాయింపుపై అప్పట్లో వివాదం కూడా చెలరేగింది. ఇదిలాఉంటే పార్టీ ఆఫీస్ నిర్మాణ క్రమంలో దానికి ఎలాంటి పర్మిషన్లు తీసుకోలేదని తెలిసింది. అంతేగాకుండా అదంతా బాలసముద్రంలోని వెంచర్ పార్కు స్థలం కాగా, పార్కు స్థలాన్ని మింగేసి పార్టీ ఆఫీస్ ను నిర్మించారనే విమర్శలు వెల్లువెత్తాయి. అయినా ఆ పార్టీ ఆఫీస్ బిల్డింగ్ కు కరెంట్ కనెక్షన్ ఇవ్వడం, నెంబర్ లేకుండా మీటర్లు తిరుగుతుండటం, ఇంతవరకు బిల్లు కట్టిన దాఖలాలు కూడా లేకపో వడం విమర్శలకు కారణమైంది.బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా ఆఫీస్ ను వరంగల్ వెస్ట్ నియోజకవర్గ పరిధిలో నిర్మించగా, మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి పాలైంది. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా బరిలో నిలిచిన దాస్యం వినయ్ భాస్కర్ ఓటమి చెందగా, కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన నాయిని రాజేందర్ రెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత ప్రభుత్వం నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లోనే కార్యకలా పాలు సాగిస్తున్నారు.ఇంతవరకు బాగానే ఉన్నా.. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ఆనుకునే బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ను నిర్మించడంతో సమస్య మొదలైంది. క్యాంప్ ఆఫీస్ లో ఉండేది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాగా, దాని పక్కనే బీఆర్ఎస్ పార్టీ ఉండటం వల్ల తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఒకే రోజు రెండు పార్టీల కార్యక్రమాలు ఉంటే.. అటు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, ఇటు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఒక రకంగా ఫైటింగ్ సిట్యుయేషన్ ఏర్పడేది. పలుమార్లు ఇదే సమస్య తలెత్తగా, ఇద్దరి మధ్య బందోబస్తు నిర్వహించడానికి పోలీసులకు ఇబ్బందులు తలెత్తేవి.శాశ్వతంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అధికారంలో ఉంటారనే భావనతోనే పార్టీ ఆఫీస్ను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలోనే నిర్మించారనే అభిప్రాయాలు వినిపిస్తుండగా, తరచూ ఇబ్బందుల నేపథ్యంలోస్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు.పార్కు స్థలంలో పార్టీ ఆఫీస్ ను అక్కడి నుంచి తరలించి, వేరే చోట ప్రభుత్వ స్థలం చూపాలని ఆయన అధికారులకు లెటర్ పెట్టారు. దీంతో హనుమకొండ ఆర్డీవో ఎన్.వెంకటేశ్ ప్రభుత్వానికి చెందిన ఎకరం స్థలంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని క్యాన్సిల్ చేయడంతో పాటు బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన పర్మిషన్ కాపీలను అందించాల్సిం దిగా లేఖ రాశారు. దీంతో పర్మిషన్ తీసుకున్న ట్లుగా ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో జూన్ 25న కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సంబంధిత బిల్డింగ్ పర్మిషన్ కాపీలు, ల్యాండ్ కేటాయింపునకు సంబంధించి డాక్యుమెంట్లు మూడు రోజుల్లోగా అందించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడికి నోటీసులు జారీ చేశారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్ భాస్కర్ కాగా, ఆయన గడువులోగా రిప్లై ఇవ్వలేదు. దీంతో రెండు రోజుల కిందట గ్రేటర్ వరంగల్ సిటీ ప్లానర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు నేరుగా వినయ్ భాస్కర్ వద్దకు వెళ్లి మరీ నోటీసులు సర్వ్ చేశారు.ఎలాంటి పర్మిషన్లు లేకుండా నిర్మించారనే ఆరోపణలు ఉండటంతో పాటు తరచూ ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ను కూలగొట్టేందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పట్టుబడుతున్నట్లు తెలిసింది. అందుకే అధికారులకు ఫిర్యాదు

## జూలై 22 నుంచి వర్షాకాల సమావేశాలు..

న్యూఢిల్లీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై 23 లేదా 24న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈమేరకు కసరత్తు చేస్తున్నారు. అయితే అధికారికంగా తేదీలు ప్రకటించలేదు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలు జూలై 4న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో ఎంపీల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక జరిగాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి ఆమోదం తెలుపనున్నారు. తర్వాత సమావేశాలు ముగుస్తాయి.వర్షాకాల పార్లమెంటు సమావేశాలు జూలై 22 నుంచి నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. ఆగస్టు 9వ తేదీ వరకు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతుంది. జూలై 23 లేదా 24 తేదీల్లో బడ్జెట్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారని తెలుస్తోంది.కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో జూన్ 22న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 53వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఇందులో వస్తు సేవలకు జీఎస్టీ వర్తింపును క్రమబద్ధీకరించడానికి ప్రతిపాదనలపై చర్చించారు. జీఎస్టీ పన్ను రేట్లు, సేవా మినహాయింపులను మెరుగుపరచడానికి అనేక సిఫార్సులు కౌన్సిల్ సూచించింది. రాష్ట్రాల వాటాను ఎప్పటికప్పుడు అందించేలా చూడాలని విజ్ఞప్తి చేశాయి. నిర్మలా సీతారామన్ కూడా ఇందుకు సానుకూలంగా స్పందినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే ఈసారి బడ్జెట్‌లో కేటాయింపులు గతంలోకన్నా భిన్నంగా ఉండే అవకాశం ఉందని జెఫరీస్ ఇప్పటికే అంచనా వేస్తోంది. ఆర్‌బీఐ రూ.2.11 లక్షల డివిడెండ్ చెల్లిస్తుండటంతో కేంద్రానికి ఆర్థిక లభ్యత పెరుగుతుందని తెలిపింది. దీంతో ఆర్థిక వృద్ధి లక్ష్యాలనూ కొనసాగిస్తూనే సామాజిక వ్యయం కూడా పెరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉండవచ్చని జెఫరీస్ నివేదిక తెలిపింది.

# ఎవరీ భోలే బాబా...

లక్నో, ఎవరీ భోలే బాబా..? లక్షల మంది భక్తులు వెళ్లేంతగా.. ఆ సత్సంగ్‌లో ఏముంది..?యూపీలోని ఎటా జిల్లాలోని పాటియాలీ తహసీల్ ప్రాంతానికి చెందిన భోలే బాబా అసలు పేరు.. సూరజ్‌పాల్. కాన్షీరామ్‌నగర్‌కు చెందిన ఇతడు.. తనను తాను దేవుడికి ప్రతిరూపంగా చెప్పుకుంటాడు. ఉత్తరప్రదేశ్ పోలీస్ విభాగంలో పనిచేసిన సూరజ్‌పాల్.. 2006లో వీఆర్ఎస్ తీసుకుని భోలే బాబాగా అవతారం ఎత్తాడు. తనకు ఎవరూ గురువులు లేరని, భగవంతుడే తనకు జ్ఞానాన్ని అనుగ్రహించాడని చెప్పుకుంటాడు భోలే బాబా. మొదట్లో తన సొంత గ్రామంలోనే ఒక గుడిసెలో ఉంటూ ఆధ్యాత్మిక ఉపదేశాలు చేసిన భోలేబాబా.. ఇతర ప్రాంతాల్లో కూడా తన ఆశ్రమాలను ఏర్పాటు చేశాడు. ఇతడికి ఉత్తరప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులు ఉన్నారు.తన భక్తులకు బోధనలు ఇచ్చేందుకు ప్రతి ఏటా సత్సంగ్ పేరుతో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహిస్తాడు భోలే బాబా. ఈ సత్సంగ్‌లో తన భార్యతో పాటు ఆసనంలో కూర్చుని బోధనలు అందిస్తాడు భోలే బాబా. కార్యక్రమం చివర్లో బాబా అనుచరులు భక్తులకు జలాన్ని పంపిణీ చేస్తారు. ఈ పవిత్ర జలం తీసుకుంటే రోగాలు దూరమవుతాయని భక్తుల విశ్వాసం. అందుకే ఈ సంత్సంగ్‌కు లక్షల సంఖ్యలో జనం తరలి వస్తుంటారు. కరోనా సమయంలో కూడా నిబంధనలు పాటించకుండా.. 50వేల మందితో ఈ కార్యక్రమం నిర్వహించాడు భోలే బాబా.ప్రస్తుతం ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో గత రెండేళ్లుగా భారీగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు..బాబా అనుచరులు. ఈ ఏడాది రతిభాన్పూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రచారం కూడా నిర్వహించారు. ఊరూరా పోస్టర్లు అంటించారు. అయితే ఇంతపెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నా కూడా.. పోలీసుల నుండి గానీ, అధికార యంత్రాంగం నుండి గానీ ఎలాంటి అనుమతులు తీసుకోలేదు నిర్వాహకులు. అటు అధికారం యంత్రాంగం కూడా ఈ బాబా వ్యవహారంలో చూసి చూడనట్టు వ్యవహరించింది. స్థానిక ఆధ్యాత్మిక గురువు సంస్మరణార్థం ఏడాదికి ఒకసారి మాత్రమే జరిగే ఈ కార్యక్రమానికి.. నిర్వాహకులు భోలే బాబా సత్సంగ్ పేరుతో భారీగా ప్రచారం నిర్వహించారు. దీంతో ఉత్తరప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. 50 వేలమందికి పైగా వచ్చిన భక్తులను.. రాత్రి 11 గంటల నుంచి బారికేడ్లు అడ్డుపెట్టి..రోడ్లపై నిర్బంధించారు. ఉదయం ఒక్కసారిగా వాటిని తొలగించడంతో భక్తులు దూసుకువచ్చారు. దీంతో భారీ తొక్కిసలాట జరిగింది.ఈ తొక్కిసలాటలో పదుల సంఖ్యలో మహిళలు, చిన్నారులు బలైపోయారు. గాయపడ్డవారిని ఎటా మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మృతదేహాలను స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అయితే మృతదేహాలను ఉంచేందుకు అక్కడ సరిపడ స్థలం లేకపోవడంతో కమ్యూనిటీ హాల్ నేలపైన, ఆవరణలో లైన్‌గా పరిచారు అధికారులు.. కమ్యూనిటీ హాల్‌లో తమవారి మృతదేహాలను చూసి బంధువులు, కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు. వారి ఆర్తనాదాలతో ఈ ప్రాంతమంతా విషాదం అలముకుంది.ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. భక్తులు ఒక్కసారిగా పరుగులు తీయడం వల్లే తొక్కిసలాట జరిగిందని పోలీసులు చెబుతున్నారు. అయితే వారు ఎందుకు పరుగులు తీశారన్నదానిపై దర్యాప్తు కొనసాగుతోంది.హత్రాస్ ఘటనపై లోక్‌సభలో ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.భక్తుల తాకిడితో స్థానికంగా ఉన్న ట్రాఫిక్ వ్యవస్థ కుప్పకూలింది. అటు నిర్వాహకులు కూడా లక్షల సంఖ్యలో వచ్చిన భక్తులను కంట్రోల్ చేయలేక చేతులెత్తేశారు. దీంతో పెనువిషాదం చోటుచేసుకుంది.

## పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య..

ఖమ్మం: నేను చనిపోతున్న నా ఆవేదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి ఈ వీడియో ద్వారా తెలియజేయండి అంటూ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు భోజడ్ల ప్రభాకర్ తీవ్ర మనస్థాపనతో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. రైతు రాజ్యంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో తనకు అన్యాయం జరిగిందని.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించి తన కుటుంబానికి న్యాయం చేయాలని వీడియో ద్వారా తెలియజేసాడు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన భోజడ్ల ప్రభాకర్ అనే రైతు తన పొలాన్ని కొంతమంది ఆక్రమించుకున్నారని ఎమ్మార్వో, ఎస్సై ఇతర అధికారులకు తెలియజేసిన చర్యలు తీసుకోలేదని కలెక్టర్ ను కలిసేందుకు ప్రయత్నించగా సమయం అయిపోవడంతో మనస్తాపం చెందిన రైతు భోజడ్ల ప్రభాకర్ నాకు ఆత్మహత్య చరణ్యమని పురుగుమందు తాగి మృతి చెందారు. తన కుటుంబానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క న్యాయం చేయాలని కోరుకుంటూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పెట్టి చనిపోయాడు.

# చివరి దశకు స్మార్ట్ సిటీ పనులు

కరీంనగర్, కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులు అధికారుల అలసత్వం పాలకుల పట్టింపులేని దోరణితో వ్యవహరించడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కరీంనగర్ నగరాన్ని కేంద్ర ప్రభుత్వం 2017 జూలై 31న స్మార్ట్ సిటీగా ఎంపిక చేసింది.కేంద్ర, రాష్ట్ర – ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.936 కోట్లు కేటాయించారు. 2018లో పనులు ప్రారంభించారు. ఇప్పటివరకు సుమారు రూ.745 కోట్లు చెల్లింపులు కాగా, మరో రూ.191 కోట్లు విడుదల కావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం రూ.30కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.30 కోట్లు కలిపి రూ.60 కోట్లు నగరానికి విడుదల చేయాల్సి ఉంది. ఆరేళ్ళ లో 80 శాతం పనులు పూర్తి చేశారు. ఇంకా 20 శాతం పనులు పూర్తి కావాలంటే మరెన్ని సంవత్సరాలు పెడుతుందో అని నగర ప్రజలు భావిస్తున్నారు.

స్మార్ట్ సిటీ పనులు రాబోయే 2025 మార్చిలోగా పూర్తి చేయాలని కేంద్రం వెసులుబాటు కల్పించింది. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ గడువు జూన్30 తో ముగియగా, ఈ గడువును మరో తొమ్మిది నెలలు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గడువు పొడిగింపుతో వందశాతం పనులు పూర్తి చేసే పనిలో అధికారులు పాలకులు నిమగ్నమయ్యారు.ప్రస్తుతం ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు, కూడళ్లు, పార్క్ లు సమీకృత మార్కెట్లు, దోభీఘాట్లు, కమాండ్ కంట్రోల్ భవనం తదితర నిర్మాణాలు చేపట్టారు. పద్మనగర్, కిసాన్ నగర్ సమీకృత మార్కెట్ల పనులు కొనసాగుతున్నాయి. కాశ్మీర్ గడ్డ మార్కెట్ పనులు వారం క్రితం ప్రారంభమయ్యాయి. కమాండ్ కంట్రోల్ భవన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్ బోర్డు కాలనీలోనూ డ్రైనేజీల కనెక్టివిటీ, టైల్స్, స్మార్ట్ స్ట్రీట్ లైట్ల విద్యుత్ కనెక్షన్, హెచ్.ఆర్ జంక్షన్ తదితర పనులు పూర్తి చేయాల్సి ఉంది.నిధులు సకాలంలో విడుదల కాకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం వాటాను జమచేయక పోవడం, అక్రమాలు చోటుచేసుకోవడంపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అధికార విపక్షాల మధ్య విమర్శలతో వందశాతం పనులు పూర్తికాలేకపోయాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం జూన్ 30తో స్మార్ట్ సిటీ పనులు వంద శాతం పూర్తి చేయాల్సి ఉంది.కరోనాతో రెండేళ్ల పాటు పనులు వేగంగా చేయలేకపోయిన కారణంగా గడువు పొడిగించాలంటూ పలువురు కోరుతూ వచ్చారు. గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మరో తొమ్మిది నెలలు గడువు పెంచడంతో, నగరంలో స్మార్ట్ సిటీ పనులు వందశాతం పూర్తయ్యే అవకాశం లభించింది. దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీ పనులు పూర్తి చేయడానికి వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు పొడిగించినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బం డి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో కరీంనగర్, వరంగల్ నగరాలు పూర్తిస్థాయి లో అభివృద్ధి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. స్మార్ట్ సిటీ నిధులను విడుదలకు తాను మూడుసార్లు లేఖ రాశానని గుర్తుచేశారు. గత పాలకులు కమిషన్లకు కక్కుర్తితోనే స్మార్ట్ సిటీ పనుల్లో జాప్యం జరిగిందని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధుల అవకతవకలు, కమిషన్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్మార్ట్ సిటీ మిషన్ గడువును పెంచిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా ఎంపీ బండి సంజయ్ కి మేయర్ వై సునీల్ రావు కృతజ్ఞతలు తెలిపారు. పెంచిన గడువుతో అన్ని రకాల సదుపాయలు సమకూరుతాయని తెలిపారు. మిగిలిన 20శాతం పనులు పూర్తి చేసి, నగరాన్ని సుందరనగరంగా అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతామ న్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా సంజయ్ నగర అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడంలో పూర్తి సహకారం అందించాలని కోరారు.

# ఆపరేషన్.ముస్కాన్- నిర్వహణ పై సమీక్ష సమావేశం

**బాలకార్మికుల వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వండి**

**బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు**

**పోలీస్ కమిషనర్.ఎం.శ్రీనివాస్**

గోదావరిఖని: జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్–టీ నిర్వహణగురించి మంగళవారం. రామగుండం పోలీస్ కమిషనర్ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఐజి.అధ్యక్షతన పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఆపరేషన్ ముస్కాన్–టీ టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్అధికారులు తో సిపి కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.....గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులుగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్.పై నిఘా ఉంచాలి. గతంలో రెస్క్యూ చేసినపిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలి.స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని స్కూల్ లలో చేర్పించాలి అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబందిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలి.ప్రతి షాప్స్ వద్ద ఇక్కడ బాల కార్మికులను నియమించలేదు. బోర్డ్సఏర్పాటుచేపించాలి. బాల్య వివాహాల చేయడం నేరం.బాల్య వివాహలపై అవగాహనకల్పించాలి.18 సంవత్సరాలలోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల,పశువుల కాపరులుగా,కిరాణం షాప్ లలో.మెకానిక్ షాపులలో, హోటళ్లలో.ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్.లలోపని చేసిన, పిల్లలు రోడ్డు పైభిక్షాటన చేస్తున్న, మరేఇతర ప్రదేశాలలో తప్పిపోయిన,వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం,లేదాస్టేట్.హోమ్ కు పంపించడం చేయాలని అన్నారు.వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి ×దర్పన్.అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతోఎవరైనా బలవంతంగాబిక్షాటన. వెట్టిచాకిరీ చేయించినవారిపై క్రిమినల్ కేసులునమోదుచేసి తగినచర్యలుతీసుకొంటామని,ఆపరేషన్.ముస్కాన్ –టీ లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలోఒక ఎస్ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు.వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్–టీ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగావిధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి మంచిర్యాల జిల్లాలలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన,వదిలి వేయబడిన,హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సీపీ తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసియస్ ఏసీపీ వెంకటస్వామి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పెద్దపల్లిశ్రీధర్,చైల్డ్.వెల్ఫేర్. కమిటీ మంచిర్యాల్ చైర్మన్ వహీద్,మంచిర్యాలడి డబ్ల్యు ఓ.చిన్నయ్య,మంచిర్యాల డిఎంహెచ్ఓ. వినీత, డీఎంహెచ్ఓ.పెద్దపల్లి కృపరాణి,ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రోత్ మేళ కార్యక్రమాన్ని సమీక్షించిన కలెక్టర్

సిద్దిపేట: పిల్లల బరువు ఎత్తు మేళాను సంబంధిత శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రోత్ మేళ కార్యక్రమం పై మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలలో 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ బరువు ఎత్తు కొలిచే మేళాను సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున నిర్వహించిన పిల్లల బరువు, ఎత్తును సక్రమంగా నమోదు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ తరపున పంచాయతీ కార్యదర్శులు గ్రోత్ మేళా పై గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని, ఏ ఎన్ ఎమ్ లు, ఆశ వర్కర్లు, మహిళా సంఘాలు అవసరమైన సహకారం అందించాలని అన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు గ్రోత్ మేళాను సందర్శించి మానిటర్ చేయాలని అన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో సప్లమెంటరీ ఫీడింగ్ ప్రోగ్రాం ప్రకారం చిన్నారులకు బాలామృతం, గుడ్లు, పాలు తదితరాలు సరిగా అందేలా చూడాలని అదేవిధంగా ఇండ్లలో కూడా సరిగా తింటున్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ప్రతినెల చిన్నారుల హెల్త్ మెజర్మెంట్ తీసుకున్నప్పుడు వైద్య శాఖ సిబ్బంది గుర్తించిన చిన్నారులను సిద్దిపేటలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో గల న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్కు పంపించాలని అన్నారు. మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు సౌకర్యం లేని

ప్రభుత్వ భవనాలు కలిగిన అంగన్వాడి కేంద్రాల్లో వాటి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం పూర్తయ్యేందుకు కావలసిన అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, డిపిఓ దేవకిదేవి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, ఇఇ పంచాయతీ రాజ్, సిడిపిఓలు అంగన్వాడి సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒక వ్యక్తికి టక్కరిచ్చి పారిపోయిన వ్యాగనర్ కారు డ్రైవర్

**చాకచక్యంగా టెక్నాలజీ తో అరెస్టు చేసిన సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు..**

సిద్దిపేట: విద్యాసాగర్ త్రి టౌన్ ఇన్స్పెక్టర్ కేసు వివరాలు తెలియపరుస్తూ.. దుద్దెడ గ్రామ శివారులో హరిత హోటల్ సమీపమున సిద్దిపేట–హైదరాబాద్ రాజీవ్ రహదారి ప్రక్కన ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి అను ఆతను రోడ్డు ప్రక్కన చెట్లలలో పడిచనిపోయి ఉన్నడని, శవమును గుర్తు పట్టడానికి విలులేకుండా ఉబ్బిపోయి, చర్మం ఉడిపోతుంది, ఎడమ కాలు మణికట్టు పై భాగం విరిగి ఉన్నది. మృతుడి జేబులో వెతకగా ఎలాంటి వివరాలు తెలియలేదు. మృతుని ఆచూకీ తెలుసుకోవడానికి గాను శవమును సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ తరలించి భద్రపర్చి కేసు నమోదు చేయనైనది. మృతుడి ఆచూకీ వివరాల కోసం సోషల్ మరియు ప్రింట్ మీడియా ప్రచార మాధ్యమాల ద్వారా, రాజీవ్ రహదారి వెంటా ఉన్న హోటళ్లలో సమాచారం ఇవ్వగా మృతుడు యం.డి. జహంగీర్ కులం ముస్లిం, వృత్తి కుక్కింగ్ మాస్టర్, నివాసం, ఇందిరమ్మ కాలనీ, సిద్దిపేట అను ఆతని గా గుర్తించనైనది. మృతుని శవం పై శవ పంచనామా నిర్వహించగ శవపరీక్షను బట్టి మృతుడు రోడ్డు వెంటా నడుచుకుంటూ వెళ్ళుచుండగా ఏదో గుర్తు తెలియని వాహనం టక్కరు ఇచ్చినందున బలమైన గాయాలై చనిపోయినట్లు తెలిసింది. నూతన టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానంతో కేసు పరిశోధన ప్రారంభించి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు ద్వారా వివరాలు సేకరించి, 27.06.2024 నాడు రాత్రి అందాజ 1.30 గంటలకు వ్యాగనర్ కారు నెం. ౦ఖ09౦జి5123 దాని డ్రైవర్ యం.డి. ఉస్మాన్, గ్రామం మునిగడప మండలం జగదేవపూర్ అతను తన వ్యాగనర్ వ్యానును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి టక్కరు చేసినాడు, బలమైన రక్త గాయాలై పై వ్యక్తి మృతిచెందినాడు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణానికి కారణమైన వ్యాగనర్ కార్ డ్రైవర్ ను అరెస్టు చేయడం జరిగిందని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.

చాకచక్యంగా నూతన టెక్నాలజీ తో కేసు చేదించినందుకు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మరియు పోలీస్ సిబ్బందిని సిద్దిపేట ఏసీపీ మధు అభినందించారు.

# రిటైర్‌మెంట్‌పై స్పందించిన జస్ప్రీత్ బుమ్రా..




టీ20 వరల్డ్‌కప్-2024 ఛాంపియన్స్‌గా భారత్ నిలిచిన విషయం తెలిసిందే. పొట్టి వరల్డ్‌కప్‌లో 17 ఏళ్ల తర్వాత భారత్ విశ్వవిజేతగా నిలవడంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాది కీలక పాత్ర.

టోర్నీ ఆసాంతం అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన బుమ్రా.. టీమిండియాకు పదేళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీని అందించాడు.

ఈ మెగా టోర్నీలో 8 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా 4.17 ఏకానమీతో 15 వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు వరించింది. అయితే టీ20 వరల్డ్‌కప్ విజయం తర్వాత స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా పొట్టి క్రికెట్‌కు విడ్కోలు పలికేశారు.

ఈ క్రమంలో జస్ప్రీత్ బుమ్రా కూడా టీ20 క్రికెట్‌కు గుడ్‌బై చెబుతాడా ఏమో అని అభిమానులు తెగ టెన్ష పడుతున్నారు. తాజాగా బుమ్రా వాంఖడే వేదికగా జరిగిన కార్యక్రమంలోతన రిటైర్‌మెంట్ ప్లాన్‌పై స్పందించాడు. ఇప్పటిల్లో తనకు రిటైర్ అయ్యే ఆలోచన లేదని బుమ్రా తెలిపాడు. "నా రిటైర్మెంట్‌కు ఇంకా చాలా సమయం ఉంది. నేను ఇప్పుడే నా కెరీర్‌ను ప్రారంభించాను. ఈ మెగా టోర్నీ విజయంలో నా వంతు పాత్ర పోషించినందుకు చాలా సంతోషంగా ఉంది. టీ20 వరల్డ్‌కప్ విజేతగా నిలవడం చాలా గర్వంగా ఉంది.

నా ఫీలింగ్స్‌ను మాటల్లో చేప్పలేకపోతున్నాను. ఈ వాంఖడే మైదానం నా జీవితంలో చాలా ప్రత్యేకమైనది. అండర్-19 కుర్రాడిగా ఇక్కడికి వచ్చా. ముంబై వీధులన్నీ ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి. ఇటువంటి ఘన స్వాగతం నేను ఎప్పుడూ చూడలేదు.

భావోద్వేగాలను నియంత్రించుకోవడం చాలా కష్టమైంది. ఇప్పటికి నేను ఓ యువ క్రికెటర్‌గానే భావిస్తున్నాను. మేము ఈ వరల్డ్‌కప్‌లో సీనియర్ ఆటగాళ్లు, కుర్రాళ్లతో కలిసి భారత జట్టు బరిలోకి దిగింది. ప్రతీ మ్యాచ్‌లోనూ 100 శాతం ఎఫెక్ట్ పెట్టి విజయం సాధించాము. రోహిత్, విరాట్ మన లక్ష్యం ఏంటనే దానిపై స్పష్టతతో ఉన్నారు. దేశానికి కీర్తి తీసుకొచ్చేందుకు అన్ని విధాల మేము ప్రయత్నిస్తాం. నా కెరీర్‌లో వరల్డ్ కప్‌ను ఎప్పుడూ గెలవలేదు. ఈ విజమం మాకు మరింత స్ఫూర్తినిచ్చిందని" బీసీసీఐతో బుమ్రా పేర్కొన్నాడు.

# ఇంగ్లండ్ బ్యాటర్ ఊచకోత.. 35 బంతుల్లో..!




వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నీలో భాగంగా సౌతాఫ్రికా ఛాంపియన్స్‌తో నిన్న (జులై 4) జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఛాంప్స్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా.. రవి బొపారా (3/9), ఓవైస్ షా (3/23), అజ్మల్ షహజాద్ (2/17), ర్యాన్ సైడ్‌బాటమ్ (1/16), స్కోఫీల్డ్ (1/22) ధాటికి 19.2 ఓవర్లలో 137 పరుగలకే కుప్పకూలింది. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో హెర్షల్ గిబ్స్ (26), మెక్‌లారెన్ (22), క్లెయిన్‌వెల్ట్ (21) మాత్రమే 20 పరుగుల స్కోర్‌ను దాటగలిగారు.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్.. ఓపెనర్లు కెవిన్ పీటర్సన్ (11 బంతుల్లో 28బీ ఫోర్, 4 సిక్సర్లు), ఫిల్ మస్టర్డ్ (35 బంతుల్లో 84 నాటౌట్‌బీ 35 బంతుల్లో 84బీ 9 ఫోర్లు, 6 సిక్సర్లు) చెలరేగిపోవడంతో 11 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఊదేసింది. ఇంగ్లండ్ కోల్పోయిన ఏకైక వికెట్ క్లెయిన్‌వెల్ట్‌కు (పీటర్సన్) దక్కింది. నిన్ననే జరిగిన మరో మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది. టోర్నీలో పాక్‌కు ఇది వరుసగా రెండో విజయం. ఇదిలా ఉంటే, టోర్నీలో భాగంగా ఇవాళ (జులై 5) మరో రెండు మ్యాచ్‌లు జరుగనున్నాయి. సాయంత్రం 5 గంటలకు జరుగబోయే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా.. రాత్రి 9 గంటలకు ప్రారంభమయ్యే మ్యాచ్‌లో భారత్, వెస్టిండీస్ జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నీ ఐసీసీ సభ్య దేశాలకు చెందిన దిగ్గజ క్రికెటర్లు పాల్గొంటున్న విషయం తెలిసిందే.

# వరల్డ్ కప్ వీరుడికి అపూర్వ స్వాగతం..



వరల్డ్ కప్ ట్రోఫీతో స్వదేశం వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ పై అభినందనల వర్షం కురుస్తూనే ఉంది. హిట్‌మ్యాన్ కంట పడితే చాలు జనం జేజేలు కొడుతూ 'వీరుడా జోహార్' అంటూ స్వాగతం పలుకుతున్నారు.

ప్రధాని నరేంద్ర మోడీతో మొదలు.. మరైన్ డ్రైవ్‌లోనూ అతడికి అదిరిపోయే వెల్‌కమ్ లభించించి. ఇక ముంబైలో వర్లీ ప్రాంతంలోని అతడి ఇంటి వద్ద స్నేహితులు రోహిత్‌కు అత్మీయ స్వాగతం పలికారు. దాంతో, అక్కడ ఒక్కసారిగా పండగ వాతావరణం కనిపించింది.

వాంఖడేలో భారత క్రికెట్ బోర్డు సత్కారం అనంతరం హిట్‌మ్యాన్ తన ఇంటికి వెళ్లాడు. అప్పటికే అతడికోసం ఎదరుచూస్తున్న ముంబై ఇండియన్స్ ఆటగాడు తిలక్ వర్మ, ఇతర స్నేహితులు రోహిత్ కారు దిగగానే సైనికుల మాదిరిగా సెల్యూట్ చేశారు. అంతేకాదు బార్బడోస్‌లో ట్రోఫీ అందుకనే సమయంలో భారత సారథి నడిచిన స్టయిల్లోనూ నడుస్తూ.. పూల దండలతో వెల్‌కమ్ చెప్పారు.


ఇక 17 తర్వాత దేశానికి టీ20 వరల్డ్ కప్ సాధించి పెట్టిన రోహిత్‌ను కలిసేందుకు అతడి నివాసం వద్ద కలిసేందుకు . వందలాది మంది తరలివచ్చారు. దాంతో, వాళ్లందరికి హిట్‌మ్యాన్ అభివాదం చేశాడు. తమ అభిమాన ఆటగాడిని ఫొటో తీసన్తూ అక్కడివాళ్లంతా మురిసిపోయారు.

పొట్టి ప్రపంచ కప్‌లో బ్యాటర్‌గా, కెప్టెన్‌గా రాణించిన రోహిత్ టీమిండియా ట్రోఫీ కలను నిజం చేశాడు. నిరుడు టెస్టు చాంపియన్‌షిప్, వన్డే వరల్డ్ కప్‌లో చేజారిన ఐసీసీ ట్రోఫీని ఈసారి ఒడిసిపట్టేశాడు. టీ20 వరల్డ్ కప్‌లో ఓపెనర్‌గా శుభారంభాలు ఇచ్చిన రోహిత్ 257 పరుగులతో భారత జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అంతేకాదు టీ20ల్లో అత్యధిక పరుగుల వీరుడిగా, మూడు ఫార్మాట్లలో 5 వేల పరుగుల క్లబ్‌లో చేరిన ఐదో కెప్టెన్‌గా హిట్‌మ్యాన్ రికార్డు నెలకొల్పాడు.

# మూతబడిన పాఠశాలలపై దృష్టి

హైదరాబాద్: పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో విద్యావ్యవస్థ తీవ్ర అవస్థలపాలయింది. తెలంగాణ వస్తే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని ప్రసంగాలతో ఊదరకొట్టిన నాటి బీఆర్ ఎస్ నాయకులు బాల్యం నిర్వీర్యం అయిపోతుంటే చోద్యం చూశారే తప్ప రాష్ట్ర విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టామని గోడలకు రంగులు వేసి కరపత్రాలు ముద్రించుకుని మురిపోయారు నాటి బీఆర్ఎస్ నేతలు. తెలంగాణలో 28 వేల పైచిలుకు పాఠశాలలు ఉండగా అందులో ఇప్పటికీ సగానికిపైగా పాఠశాలలు మూసి వేయబడ్డాయి. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ సర్కార్ తక్షణ చర్యలు తీసుకోకపోతే కొత్తగా మరికొన్ని మూతబడే ప్రమాదం ఉంది. మూతబడిన ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ తిరిగి తెరిపించాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలను విద్యాశాఖ అధికారులు బేఖాతరు చేస్తున్నారు. విద్యార్థులు లేక మూతబడిన పాఠశాలలను తెరిపిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి హామీ నీటి మూటగానే మిగిలింది. తాజాగా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టిన ప్రభుత్వం జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న వాటికి కేటాయించనేలేదు. విద్యార్థులున్న పాఠశాలలకే ఉపాధ్యాయులను కేటాయిస్తూ వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పది మందిలోపు విద్యార్థులున్న పాఠశాలలకు ఒకరు, 11 నుంచి 40 మంది వరకు ఉన్న పాఠశాలలకు ఇద్దరు, 41 నుంచి 60 మంది ఉన్న పాఠశాలలకు ముగ్గురు, 61, ఆపైన విద్యార్థులున్న పాఠశాలలకు మంజూరైన అన్ని పోస్టులను భర్తీ చేసేలా వెబ్ ఆప్షన్లను కేటాయించింది. తాజా ప్రకటనతో ముఖ్యమంత్రి హామీ ఇప్పట్లో అమలయ్యేలా లేదని తేలింది. రాష్ట్రంలో మూతపడిన ప్రభుత్వ బడులను తెరిపిస్తామని ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆ బడులను తెరిపించేందుకు ఉపాధ్యాయులను కేటాయిస్తామని భరోసా ఇచ్చారు. గతంలో విద్యార్థులు లేక (జీరో ఎన్‌రోల్‌మెంట్) మూతపడిన 1,739 ప్రభుత్వ పాఠశాలలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెరుచుకుంటాయని ప్రజలు ఆశించారు. కానీ, ఆ పాఠశాలలకు తాజాగా ఒక్క ఉపాధ్యాయుడినీ ప్రభుత్వం కేటాయించలేదు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలంలో ఖాజాగూడ, మంచర్లగూడ పాఠశాలలు మూతబడి దశాబ్ద కాలం గడుస్తున్నది. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోకపోవడంతో తల్లిదండ్రులు చేసేదేమీ లేక తమ పిల్లలను అప్పో సప్పో చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన అన్ని పాఠశాలలను తిరిగి తెరిపించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా.. ఇప్పటికే శంకర్పల్లి మండలంలో మూతబడిన లక్ష్మారెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల, లచ్చిరెడ్డి గూడ, కచ్చిరెడ్డి గూడ గ్రామాల్లో విద్యాశాఖ అధికారులు పాఠశాలలను తెరిపించారు. కాగా, పాఠశాలలు తెరిచి 15 రోజులు గడుస్తున్నా మండలంలో ఇంకా ఖాజాగూడ, మంచర్లగూడ పాఠశాలలు తెరుచుకోలేదు. ఖాజా గూడ గ్రామస్తులు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల తెరుచుకోకపోవడంతో తమ పిల్లలను సమీపంలోని ఎలవర్తి గ్రామానికి పంపించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని గ్రామాల్లో మూతబడిన పాఠశాలలను తెరిపిస్తుండగా, తమ గ్రామంలో ఎందుకు తెరిపించడం లేదని ఖాజాగూడ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మూతబడిన ఖాజాగూడ, మంచర్లగూడ పాఠశాలలు తెరిపించే విషయమై సంప్రదించేందుకు శంకర్పల్లి ఇన్చార్జి ఎంఈవో సయ్యద్ అక్బర్‌కు ఫోన్ చేస్తే.. ఆయన స్పందించకపోవడం గమనార్హం.

# పారిస్ ఒలింపిక్స్.. ఈ అథ్లెట్స్‌పై భారీ అంచనాలు..
## అతడికి గోల్డ్ వచ్చే అవకాశం!



జులై 26 నుంచి పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక క్రీడల్లో పాల్గొనే 28 మంది సభ్యుల భారత అథ్లెటిక్స్ టీమ్‌కి జావెలిన్ త్రో సూపర్ స్టార్ నీరజ్ చోప్రా నేతృత్వం వహించనున్నాడు.

అథ్లెట్స్ లిస్టుని గురువారం వెల్లడించారు. ఇందులో 17 మంది పురుషులు, 11 మంది మహిళలు ఉన్నారు. అయితే లాంగ్ జంపర్ జెస్విన్ ఆల్డ్రిన్ త్వరలో జట్టులో చేరే అవకాశం ఉంది. పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ పోటీలు ఆగస్టు 1 నుంచి 11 వరకు జరగనున్నాయి.

గోల్డ్‌పై కన్నేసిన నీరజ్ చోప్రా

ఒలింపిక్, జావెలిన్ త్రోలో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నీరజ్ చోప్రా, పారిస్‌లో కూడా గోల్డ్ సాధించే లక్ష్యంతో బరిలో దిగుతున్నాడు. అతనితోపాటు కిషోర్ జెనా కూడా ప్రాతినిధ్యం వహించనున్నాడు. ట్రైనింగ్‌పై ఫోకస్ చేయడం కోసం ఈ వీకెండ్‌లో పారిస్‌లో జరిగే డైమండ్ లీగ్ సమావేశానికి కూడా నీరజ్ హాజరుకావడం లేదు.

సీనియర్లు, జూనియర్ల కలయికగా స్క్వాడ్

మిగిలిన స్క్వాడ్‌లో పాపులర్ స్టార్లు, కొత్తగా వెలుగులోకి వచ్చిన ప్లేయర్లు ఉన్నారు. ఆసియా క్రీడల ఛాంపియన్‌లు అవినాష్ సాబ్లే (3,000 మీటర్ల స్టీపుల్‌చేజ్), తజిందర్‌పాల్ సింగ్ టూర్ (షాట్‌పుట్) ఒలింపిక్ పతకం సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్ప్రింటర్ జ్యోతి యర్రాజీ ఒలింపిక్స్‌లో పాల్గొన్న తొలి భారతీయ 100 మీటర్ల హర్డిలర్‌గా గుర్తింపు పొందింది.

జెస్విన్ ఆల్డ్రిన్‌కి అవకాశం వస్తుందా?

లాంగ్ జంపర్ జెస్విన్ ఆల్డ్రిన్ త్వరలో జట్టులో చేరే అవకాశం ఉంది. గాయం కారణంగా %వీ% శ్రీశంకర్ వైదొలుగుతున్నట్లు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (%ూఖీ×%) అధికారికంగా అంతర్జాతీయ పాలకమండలికి తెలియజేయడంపై ఇది ఆధారపడి ఉంటుంది. శ్రీశంకర్ మొదట్లో అర్హత సాధించినా, ఇప్పుడు పోటీ చేసే అవకాశం లేదు.

ఆల్డ్రిన్ ప్రస్తుతం ఆటోమేటిక్ క్వాలిఫికేషన్ జోన్ వెలుపల, ప్రపంచంలో 33వ స్థానంలో ఉన్నాడు. పురుషుల లాంగ్ జంప్‌లో కేవలం 32 మంది అథ్లెట్లు మాత్రమే పోటీ పడుతున్నారు. పాల్గొనని అథ్లెట్ల గురించి ఇంటర్నేషనల్ బాడీకి తెలియజేయడానికి %ూఖీ×%కి గురువారం అర్ధరాత్రి వరకు సమయం ఉంది. వైదొలిగిన అథ్లెట్స్ ఆధారంగా, కోటా ప్లేసెస్‌ని తిరిగి కేటాయించే ఆస్కారం ఉంటుంది.

పారిస్ ఒలింపిక్స్‌లో భారత అథ్లెటిక్ టీమ్ హైలైట్స్

ఇటీవల నేషనల్ ఇంటర్-స్టేట్ ఛాంపియన్‌షిప్స్ స్వర్ణ పతక విజేత, హై జంపర్ సర్వేష్ అనిల్ కుషారే ఒలింపిక్ అరంగేట్రం చేశాడు. అభా ఖతువా ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా మహిళల షాట్‌పుట్‌లో అనూహ్యంగా చోటు దక్కించుకుంది. అలానే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో %ఖూూ%పై అద్భుత విజయం అందుకున్న పురుషుల 4%ఇ400ఎ% రిలే జట్టు కూడా అంచనాలు పెంచింది. అయితే, రాజేష్ రమేష్ ఈ సీజన్‌లో వ్యక్తిగత 400 మీటర్ల రేసుల్లో పాల్గొననందున అతని ఫిట్‌నెస్ గురించి ఆందోళనలు ఉన్నాయి. ఇటీవలి జాతీయ ట్రయల్ ఆధారంగా మహిళల 4%ఇ%400 మీటర్ల రిలే జట్టు ఎంపిక అయింది.

భారత అథ్లెటిక్స్ టీమ్

పురుషులు: అవినాష్ సాబ్లె (3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్), నీరజ్ చోప్రా, కిషోర్‌కుమార్ జెనా (జావెలిన్ త్రో), తజిందర్‌పాల్ తూర్ (షాట్‌పుట్), ప్రవీణ్ చిత్రవేల్, అబ్దుల్లా అబూ బాకర్ (ట్రిపుల్ జంప్), అక్షీప్ సింగ్, వికాస్ సింగ్, పరమ్‌జీత్‌సింగ్ బిస్త్ (20 కిమీ రేస్ వాక్), మహ్మద్ అనాస్, మహ్మద్ అజ్మల్, అమోజ్ జాకబ్, సంతోష్ తమిళరసన్, రాజేశ్ రమేశ్ (4ఐ400 మీ రిలే), మిజో చాకో కురియన్ (4ఐ400 మీ రిలే), సూరజ్ పన్వర్ (రేస్ వాక్ మిక్స్‌డ్ మారథాన్), సర్వేష్ అనిల్ కుశారె (హైజంప్)

మహిళలు: కిరణ్ పహల్ (400 మీ), పారుల్ చౌదరి (3000 మీ స్టీపుల్‌ఛేజ్, 5000 మీ), జ్యోతి యర్రాజి (100 మీ హర్డిల్స్), అన్ను రాణి (జావెలిన్ త్రో), అభా ఖతువా (షాట్‌పుట్), జ్యోతికశ్రీ దండి, శుభ వెంకటేశన్, విథ్య రామరాజ్, పూవమ్మ (4ఐ400 మీ రిలే), ప్రాచి (4ఐ400 మీ), ప్రియాంక గోస్వామి (20 కిమీ రేస్ వాక్/ రేస్ వాక్ మిక్స్‌డ్ మారథాన్)

# ఇక పొట్టి పోరు.. నేటి నుంచి భారత్, దక్షిణాఫ్రికా మహిళల టీ20 సిరీస్

### - ఫుల్ జోష్‌లో టీమ్‌ఇండియా




చెన్నై: స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే, టెస్టు సిరీస్‌లను గెలిచి జోరు మీదున్న భారత మహిళల క్రికెట్ జట్టు శుక్రవారం నుంచి మొదలుకాబోయే టీ20 సిరీస్‌లో తలపడనుంది.

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శుక్రవారం చెన్నై వేదికగా జరుగబోయే తొలి టీ20లో సఫారీలతో అమీతుమీ తేల్చుకోనేందుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమ్‌ఇండియా సిద్ధమైంది. వన్డేలతో పాటు ఏకైక టెస్టునూ ఓడిన సౌతాఫ్రికా పొట్టి ఫార్మాట్‌లో అయినా భారత్‌కు గట్టిపోటీనిచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఈ నెలలో జరిగే ఆసియా కప్‌తో పాటు అక్టోబర్‌లో బంగ్లాదేశ్ వేదికగా జరుగబోయే టీ20 ప్రపంచకప్‌నకు ముందు భారత్‌కు ఇదే చివరి పరిమిత ఓవర్ల సిరీస్.

సూపర్ ఫామ్:

దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో రెండు సెంచరీలు చేసిన ఓపెనర్ స్మృతి మంధాన టెస్టులలోనూ శతకం బాది ఫుల్ ఫామ్‌లో ఉంది. వన్డే సిరీస్‌లో విఫలమైనా షఫాలీ వర్మ చెన్నై టెస్టులో డబుల్ సెంచరీ బాది టచ్‌లోకి వచ్చింది. హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ కూడా టచ్‌లోనే ఉన్నారు. బౌలింగ్‌లో పేసర్లు రేణుకా, పూజా వస్త్రకార్, అరుంధతిరెడ్డి రాణిస్తుండగా స్పిన్నర్లు దీప్తి శర్మ, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ కీలకం కానున్నారు.

# ముంబై సెలబ్రేషన్స్ తర్వాత.. లండన్ ఫ్లైట్ ఎక్కేసిన కోహ్లీ..



టీమ్ ఇండియా స్టార్ విరాట్ కోహ్లీ లండన్ బయల్దేరి వెళ్లారు. గురువారం రాత్రి ముంబైలో జరిగిన విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోహ్లీ.. అనంతరం లండన్ ఫ్లైట్ ఎక్కేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

కాగా, గత నెల 29న జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత హరికేన్ తుపాను కారణంగా బార్బడోస్‌లో చిక్కుకుపోయిన భారత ఆటగాళ్లు ఎట్టకేలకు గురువారం ఉదయం స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇక ఉదయం నుంచి ఫుల్ బిజీగా గడిపారు. ప్రధాని మోదీతో భేటీ, ముంబై మెరైన్ డ్రైవ్‌లో ఓపెన్ టాప్ బస్సులో విక్టరీ పరేడ్, వాంఖడే స్టేడియంలో సత్కారం వంటి కార్యక్రమాలతో రోజు మొత్తం బిజీగా గడిపారు. ఇక సెలబ్రేషన్స్ పూర్తైన వెంటనే కోహ్లీ ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చారు. లండన్‌కు బయల్దేరి వెళ్లినట్లు తెలిసింది.

కోహ్లీ ఇటీవలే రెండోసారి తండ్రైన విషయం తెలిసిందే. కోహ్లీ భార్య, ప్రముఖ బాలీవుడ్ నటి అనుష్క శర్మ ఈ ఏడాది ఫిబ్రవరిలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం అనుష్క తన ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్‌తో లండన్‌లోనే ఉన్నట్లు తెలిసింది. దీంతో వారిని కలుసుకునేందుకు కోహ్లీ టీ20 విక్టరీ సెలబ్రేషన్స్ అనంతరం వెంటనే లండన్ ఫ్లైట్ ఎక్కేశారు. భార్య, పిల్లలతో టీ20 విజయాన్ని సెలబ్రేట్ చేసుకోనున్నట్లు తెలుస్తోంది.

# వింబుల్డన్‌లో జొకో జోరు.. మూడో రౌండ్‌కు సెర్బియా స్టార్

### రెండో రౌండ్ చేరిన యూకీ బాంబ్రీ



లండన్: కెరీర్‌లో 25వ గ్రాండ్‌స్లామ్‌పై కన్నేసిన సెర్బియా స్టార్ నొవాక్ జొకోవిచ్ ఆ దిశగా మరో అడుగు ముందుకేశాడు.

వింబుల్డన్ పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో జొకో 6-3, 6-4, 5-7, 7-5తో జేకబ్ ఫియర్న్లీ(బ్రిటన్)ను ఓడించి మూడో రౌండ్‌కు చేరుకున్నాడు.

మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో గతేడాది ఈ టోర్నీ రన్నరప్ ఒన్స్ జబెర్ 6-1, 7-5తో రాబిన్ మోంట్‌గొమెరి(అమెరికా)ను చిత్తుచేసింది.

పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత ఆటగాడు యుకీ బాంబ్రీ, ఫ్రెంచ్ సహచరుడు అల్బనో ఒలివెట్టి ద్వయం 6-4, 6-4తో కజకిస్థాన్ ద్వయం అలెగ్జాండర్ బబ్లిక్-షెవ్‌చెంకోను చిత్తు చేసింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**